4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక | తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం..!!

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 09 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 08/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## చంద్రబాబు ప్రచారం చేసిన షహదరాలో.. 32 ఏళ్ల తర్వాత భాజపా విజయం


**దిల్లీ:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 2న దిల్లీలోని షహదరా అసెంబ్లీ నియోజకవర్గంలో భాజపాకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా, అక్కడ 32 ఏళ్ల తర్వాత కాషాయ జెండా ఎగిరింది. 1993లో తొలిసారి ఇక్కడ భాజపా అభ్యర్థి రామ్‌నివాస్ గోయల్

2

## బిగ్ అలర్ట్..!!

### కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్ పడిందా..?

- తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు
- కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది
- గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలి
- డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుంది : పౌర సరఫరాల శాఖ





# దిల్లీ కోటపై కాషాయ జెండా

## 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారంలోకి భాజపా


దేశ రాజధానిలో ప్రజలు 'ఆప్-దా'(ముప్పు)ను బయటకు పంపారు. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు కొందరు అహంకారంతో పాలించారు. ఇక నుంచి వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో దిల్లీలో పరిపాలన సాగిస్తాం. -ప్రధాని మోదీ

- అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాలతో ఘన విజయం
- 22తో సరిపెట్టుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ
- కేజ్రీవాల్ సహా ప్రముఖుల పరాజయం
- అతి కష్టమ్మీద గట్టెక్కిన సీఎం ఆతిశీ
- ఉనికి కోల్పోయిన కాంగ్రెస్.. మూడోసారీ సున్నా
- కేజ్రీని ఓడించిన పర్వేశ్ వర్మే నూతన సీఎం?



**దిల్లీ:** 'మోదీ గ్యారంటీ' ఫలించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమయ్యాయి. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినా దిల్లీ శాసనసభలో మాత్రం అధికారం దక్కడం లేదనే కమలనాథుల వ్యథ తీరిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాల్లోనూ విజయదుందుభి మోగించిన భాజపా ఇప్పుడు అసెంబ్లీలో పాగా వేసింది. ఇతర ఏ పక్షాలకూ తావులేకుండా ముఖాముఖి సాగిన పోరులో 70 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల భాజపా అభ్యర్థులు విజయం సాధించి గెలుపు బావుటా ఎగరేశారు. ఆప్ నేతలపై వచ్చిన ఆరోపణలు, ఇటీవలి కేంద్ర బడ్జెట్లో వేతన జీవులకు ప్రకటించిన ఆదాయపు పన్ను వరాలు, దిల్లీ అభివృద్ధికి ప్రధాని మోదీ స్వయంగా ఇచ్చిన హామీలు.. ఇలాంటివన్నీ ఓటర్ల మది దోచుకున్నాయి. ఆ దెబ్బకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ సీనియర్ నేతలు- మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి, సౌరభ్ భరద్వాజ్ వంటివారంతా పరాజితులుగా మిగిలిపోవాల్సి వచ్చింది. ఆప్ 12 ఏళ్ల పాలనకు తెరపడింది. ఈ ఎన్నికల్లో ఆప్ నేత, ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం (కల్కాజీ నియోజకవర్గం) గెలుపొందారు. ఒకదశలో వెనుకంజలో ఉన్న ఆమె.. ఆ తర్వాత పుంజుకుని భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు. దిల్లీని 15 ఏళ్లపాటు ఏలిన కాంగ్రెస్ పార్టీ కనీసం ఒక్కచోటైనా బోణీ కొట్టలేకపోయింది. ఆ పార్టీ తరఫున బరిలో దిగిన సందీప్ దీక్షిత్ (మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు), అల్కా లాంబా వంటివారంతా ఓడిపోయారు. న్యూదిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో ఓడించిన భాజపా నేత, మాజీ ముఖ్యమంత్రి సాహిబ్‌సింగ్ వర్మ తనయుడు పర్వేశ్ వర్మ నూతన ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేజ్రీవాల్‌కు 25,999 ఓట్లు, వర్మకు 30,088 ఓట్లు వచ్చాయి. దిల్లీ ఎన్నికల్లో విజయం ప్రధాని మోదీకి, దిల్లీ ప్రజలకు చెందుతుందని వర్మ చెప్పారు. 2013లో అసెంబ్లీకి, ఆ తర్వాత 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ దిల్లీ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన జాట్ల నేత వర్మ.. ఈసారి అసెంబ్లీ సమరంలో భాజపా అధికారికంగా తన పేరు ప్రకటించడానికి చాలాముందుగానే ప్రచారం ప్రారంభించారు.

**పర్వేశ్ వర్మ విజయ సంకేతం... భాజపా విజయ దుందుభి**

సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా కమలనాథులు ఈసారి ఎన్నికల బరిలో దిగారు. ఉదయం ఫలితాల సరళి వెలువడటం ప్రారంభమైనప్పటి నుంచి అంతా ఏకపక్షంగా, భాజపాకు అనుకూలంగా రావడం మొదలైంది. జయాపజయాలు దోబూచులాడిన న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ చివరకు 4,089 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. జంగ్‌పురలో భాజపా అభ్యర్థి తర్వీందర్‌సింగ్ చేతిలో మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా 675 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. షాకుర్ బస్తీలో సత్యేందర్ జైన్ 19వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆప్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న గోపాల్‌రాయ్ (మెజార్టీ 18,994), ముకేశ్ అహ్లావత్ (మెజార్టీ 17,126), ఇమ్రాన్ హుస్సేన్ (మెజార్టీ 29,823)లు నెగ్గి పార్టీ పరువు నిలబెట్టారు.

**దిల్లీలోని భాజపా కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల విజయోత్సాహం.. కాంగ్రెస్‌కు మూడోసారి ఓటమి**

భాజపా అభ్యర్థి చందన్‌కుమార్ చౌధరి కేవలం 344 ఓట్ల తేడాతో సంగమ్‌విహార్ నుంచి నెగ్గారు. ఈ ఎన్నికలతో కలిపి కాంగ్రెస్ పార్టీకి వరసగా మూడు అసెంబ్లీ సమరాల్లో ఓటమి మిగిలినట్లయింది. ఒక్కటంటే ఒక్కస్థానం కూడా ఆ పార్టీకి దక్కలేదు. ఆప్‌ను ఆప్‌ద (విపత్తు)గా పేర్కొనడం, దిల్లీలో తీవ్ర కాలుష్యం సహా పౌర సమస్యలు, కేజ్రీవాల్ నివాస భవంతిని అద్దాలమేడగా చూపించడం, ఎక్సైజ్ విధానంలో అవినీతి వంటివి ఓటర్లపై గట్టి ప్రభావం చూపాయని భావిస్తున్నారు. ఫలితాలు వెల్లడయ్యాక ఆప్, కాంగ్రెస్ కార్యాలయాలు కళతప్పి కనిపించగా భాజపా కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. సీఎం అభ్యర్థిని కేంద్ర నాయకత్వం నిర్ణయిస్తుందని పర్వేశ్ వర్మ సహా ..2వ పేజీలో

## మోదీపై నమ్మకంతోనే దిల్లీలో... భాజపా గెలుపు

### దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు

### దేశ రాజధాని దిల్లీలో ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి భాజపాను గెలిపించారు

- దేశంలోని ప్రజలందరి ఆత్మ గౌరవానికి సంబంధించిన గెలుపు ఇది
- దేశ, రాష్ట్ర రాజధానులు ప్రజల ఆకాంక్షలు తీర్చేవిగా ఉండాలి
- వాతావరణ కాలుష్యం, రాజకీయ కాలుష్యం దిల్లీనీ మార్చేశాయి
- సుస్థిర అభివృద్ధి విధానం ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు
- మన దేశానికి రైట్ టైమ్‌లో రైట్ లీడర్.. మోదీ...: చంద్రబాబు

2లో



**అమరావతి :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. "దేశ రాజధాని దిల్లీలో ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి భాజపాను గెలిపించారు. దేశంలోని ప్రజలందరి ఆత్మ గౌరవానికి సంబంధించిన గెలుపు ఇది. దేశ, రాష్ట్ర రాజధానులు ప్రజల ఆకాంక్షలు తీర్చేవిగా ఉండాలి. వాతావరణ కాలుష్యం, రాజకీయ కాలుష్యం దిల్లీనీ మార్చేశాయి. సుస్థిర అభివృద్ధి విధానం ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. మన దేశానికి రైట్ టైమ్‌లో రైట్ లీడర్.. మోదీ. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే (సుమారు రూ.65వేలు) ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోంది" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "ఆప్ పాలనలో దిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. కొన్ని విధానాల వల్ల అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ఒకప్పుడు పంజాబ్‌కు అన్ని రంగాల్లో మంచి పేరుండేది. ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయి. వైకాపా పాలనలో ఏపీలో మద్యం మాఫియా తయారైంది. ఏపీ, దిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదు. ప్రజల ఆకాంక్షలను వారు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం..!

- 70 స్థానాల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాలను కైవసం చేసుకున్నాయి..
- కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది..
- దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది
- బీజేపీతో పాటు ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు
- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంపై పవన్ కల్యాణ్ స్పందించారు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 70 స్థానాల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాలను కైవసం చేసుకున్నాయి.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది.. దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. దీంతో బీజేపీతో పాటు ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంపై పవన్ కల్యాణ్ స్పందించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 70 స్థానాల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాలను కైవసం చేసుకున్నాయి.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది.. దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. దీంతో బీజేపీతో పాటు ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా ..2లో..

సూర్య

ఆదివారం 09 ఫిబ్రవరి, 2025

# దిల్లీ కోటపై కాషాయ జెండా

**(మొదటిపేజి తరువాయి)** భాజపా నేతలంతా చెబుతున్నారు. వర్మకే అవకాశమిస్తారా, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పూర్తిగా కొత్తవ్యక్తిని తెరపైకి తెస్తారా అనేది తేలాల్సి ఉంది.

**అబద్ధాల ఆప్ పాలన అంతమైంది..** దిల్లీలో అబద్ధాల ఆప్ పాలన ముగిసింది. తప్పుడు వాగ్దానాలతో ప్రజలను ఎల్లవేళలా తప్పుదారి పట్టించలేరని ఓటర్లు నిరూపించారు. యమునా నది కాలుష్యం, అపరిశుభ్ర తాగునీరు, దెబ్బతిన్న రోడ్లు, పొంగి పొర్లుతున్న మురుగు కాలువలు, నిత్యం తెరిచే ఉంచే మద్యం దుకాణాలపై దిల్లీ ప్రజలు తమ స్పందనను ఓటు ద్వారా తెలియజేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం దిల్లీ అభివృద్ధిని కొత్తపుంతలు తొక్కిస్తుంది.

**అమిత్ షా, కేంద్ర హెూం శాఖ మంత్రి...భాజపాపై పోరాటం కొనసాగిస్తాం**

నా వెంట ప్రబల శక్తిగా నిలిచిన దిల్లీ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. భాజపా నిరంకుశత్వం, గూండాగిరీలపై పోరాటం కొనసాగిస్తాం. నా గెలుపుపై సంబరాలు చేసుకునే సమయం కాదిది. ఇది సమరం చేసే సమయం. **-ఆతిశీ, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి**

**ప్రజాతీర్పును సవినయంగా అంగీకరిస్తున్నాం..** ప్రజల తీర్పును సవినయంగా అంగీకరిస్తున్నాం. కాలుష్యం, ధరల పెరుగుదల, అవినీతికి వ్యతిరేకంగా, దిల్లీ ప్రజల పురోగతి కోసం పోరాటం కొనసాగిస్తాం. అంకితభావంతో పనిచేసిన దిల్లీలోని కాంగ్రెస్ కార్యకర్తలందరికీ, మద్దతుగా నిలిచిన ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు.. ప్రజలు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు**

దేశ రాజధానిలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా



వాతావరణం సృష్టించడంలో పార్టీ విజయం సాధించింది. కానీ, నగరాన్ని పాలించడానికి ప్రజలు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు. అయినా వారి తీర్పును అంగీకరిస్తున్నాం. కాలుష్యం, యమున శుద్ధి, విద్యుత్తు, రహదారులు, తాగునీటి సరఫరా, దిల్లీ అభివృద్ధి తదితర అంశాలను ప్రస్తావిస్తూ ప్రజలతో ఉంటాం.

**మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు..కేజ్రీవాల్, ఆప్‌లపై ఇది రెఫరెండం**

ఇది ప్రధానమంత్రి నరేంద్రమోదీ విధానాలకు దక్కిన విజయం కాదు. అరవింద్ కేజ్రీవాల్, ఆప్‌లపై రెఫరెండం. ప్రజలు కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలను, జరగని అభివృద్ధిని జరిగినట్లు ఘనంగా చాటుకునే తత్వాన్ని తిరస్కరించారు.

**జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి...మార్పు కోసం ప్రజలు ఓటేశారు**

దిల్లీలో నెలకొన్న పరిస్థితులపై విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం ఓటేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన అందరికీ నా శుభాకాంక్షలు. మిగిలిన వాళ్లంతా క్షేత్రస్థాయిలో నిలబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందాలి. **-ప్రియాంకా గాంధీ వాద్రా, వయనాడ్ ఎంపీ**

**మద్యం విధానం వల్లే ఓటమి**

మద్యం విధానం కేజ్రీవాల్ ప్రతిష్ఠను దెబ్బతీసింది. డబ్బు ఆర్జించి పెట్టింది. ఆ డబ్బులో వారు మునిగిపోయారు. కేజ్రీవాల్ ఒకవైపు పరిశుద్ధ రాజకీయాల గురించి మాట్లాడుతూ వివాదాస్పద మద్యం విధానాన్ని తీసుకొచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని పక్కనబెట్టి తప్పుడు మార్గంలో ప్రయాణించడం కూడా ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన మరో తప్పిదం. ధనమే ప్రధానంగా మద్యం విధానాన్ని తీసుకురావడం వల్లే ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. **-అన్నా హజారే, సామాజిక ఉద్యమకారుడు**

**యావత్ ప్రతిపక్షానికీ ఎదురుదెబ్బ...** దిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీకే కాదు, యావత్ ప్రతిపక్షానికీ ఎదురుదెబ్బ. ఆ పార్టీ ఇప్పుడు పంజాబ్‌కు మాత్రమే పరిమితమైపోయింది. దాని భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. -యోగేంద్ర యాదవ్

## మోదీపై నమ్మకంతోనే దిల్లీలో భాజపా గెలుపు

**(మొదటిపేజి తరువాయి)** పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారు. ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలి. ఏపీ, దిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు. తెచ్చిన పాలసీలు ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపించాయో నేతలు చర్చించాలి. పార్టీలు, నేతలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. గుజరాత్‌లో సుస్థిర పాలనతో వృద్ధి 15 రెట్లు పెరిగింది. మంచి నాయకత్వంలో ముందుకెళ్తే 2047 నాటికి మన దేశమే నంబర్ వన్” అని చంద్రబాబు అన్నారు.

## చంద్రబాబు ప్రచారం చేసిన షహదరాలో.. 32 ఏళ్ల తర్వాత భాజపా విజయం

**(మొదటిపేజి తరువాయి)** గెలుపొందారు. తర్వాత 1998, 2003, 2008 ఎన్నికల్లో కాంగ్రెస్, 2013లో శిరోమణి అకాలీదళ్, 2015, 2020ల్లో ఆప్ గెలిచాయి. తాజా ఎన్నికల్లో భాజపా అభ్యర్థి సంజయ్ గోయల్ విజయం సాధించారు. ఈనెల 2న ఇక్కడ చంద్రబాబుతోపాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రచార వేదికను పంచుకున్నారు. ఆ సభలో అభ్యర్థి సంజయ్ గోయల్ మాట్లాడుతూ దిల్లీలో మద్యం కుంభకోణానికి పాల్పడిన ఆప్ మద్యాన్ని పంచితే, నేను మాత్రం ఇక్కడున్న ఆంధ్రప్రదేశ్‌వాసులకు చంద్రబాబు నాయుడిని అడిగి మరీ, మీ ఊళ్లలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

### భార్యను పాము కరిచిన ప్రాంతానికి తెల్లారి వెళ్లిన భర్త.. కనిపించింది చూసి షాక్

విజయనగరం జిల్లా ఎల్ కోట మండలం లింగంపేటకు చెందిన నందిపల్లి సత్యవతి అనే మహిళ కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో భోజనం చేసింది. అనంతరం కొద్దిసేపటికి సత్యవతి బహిర్భూమి కోసం ఇంటికి సమీపంలో ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లారు. అలా వెళ్లిన కొద్దిసేపటి తర్వాత అకస్మాత్తుగా ఓ పాము సత్యవతిపై దాడి చేసి కాటేసింది. దీంతో భయపడ్డ సత్యవతి పెద్ద పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు పరుగు పరుగున ఆమె వద్దకు వెళ్లారు. పాము కాటేసిన విషయం వారికి తెలియజేయడంతో హుటాహుటిన ఎల్ కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం ఎస్ కోట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యం అందించడంతో సత్యవతికి ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతానికి సత్యవతి కోలుకుంటుంది. సత్యవతిని ఎలాంటి ప్రాణాపాయం లేదని త్వరలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలియజేశారు. అయితే రాత్రి సమయంలో పాము కాటు వేసిన ప్రాంతానికి మరుసటి రోజు ఉదయం భర్త సన్యాసయ్యతో కలిసి మరికొందరు స్థానికులు వెళ్లి పరిశీలించారు. అలా వెళ్లిన వారు ఆ ప్రాంతాన్ని చూసి కంగుతిన్నారు. సత్యవతిని కాటేసిన పాము అక్కడే మృతి చెంది కనిపించింది. దీంతో అవాక్కైన సత్యవతి భర్త పాము మృతి చెందిన విషయాన్ని వైద్యులకు తెలియజేశాడు. అయితే మనిషిని కరిచి పాము చనిపోయే పరిస్థితి ఉండదని, అలాంటి అంశం వైద్యశాస్త్రంలో ఎక్కడా లేదని తెలిపారు వైద్యులు. బహుశా ఆ పాము అప్పటికే అనారోగ్యంతో ఉండి ఉంటుందని, కాటేసిన కంగారులో సత్యవతి పామును తొక్కడం వల్ల ఏమైనా పాము చనిపోయి ఉండవచ్చని లేదా కాటేసిన పాము, చనిపోయిన పాము వేరువేరు కూడా అయ్యుండొచ్చని వైద్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ గ్రామస్తులు మాత్రం సత్యవతిని కరవడం వల్లే పాము మరణించిందని ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఈ ఆసక్తికర ఘటన జిల్లాలో హాట్ టాపిక్ అయింది.

## బిగ్ అలర్ట్..!

**కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్ పడిందా..?**

**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు**

**కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది**

**గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలి**

**డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుంది : పౌర సరఫరాల శాఖ**

**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కొత్తరేషన్ కార్డులతోపాటు.. ప్రస్తుతం రేషన్ కార్డుల కలిగి.. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని





సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కొత్తరేషన్ కార్డులతోపాటు.. ప్రస్తుతం రేషన్ కార్డుల కలిగి.. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ప్రజాపాలన సదస్సులు.. ఈ మధ్య గ్రామ, వార్డు సభల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమంలోనూ దరఖాస్తులొచ్చాయి. లేటెస్ట్‌గా మీ సేవా కేంద్రాల్లో అప్లికేషన్లు స్వీకరించాలని.. డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌర సరఫరాల శాఖ భావించింది. మీ సేవా కేంద్రాల్లో కొత్త ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల స్వీకరణను వెంటనే ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో చాలామంది రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాలకు క్యూ కట్టారు. అయితే వారిలో కొంతమందికి నిరాశ మిగిలింది. అప్లికేషన్లు స్వీకరించడం లేదని.. ఇంకా రేషన్ కార్డుల పోర్టల్ ఓపెన్ కాలేదన్న సమాధానం వచ్చింది. దీంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసినట్లు వార్తలు వచ్చాయి.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించినట్లు వార్తా కథనాలు ప్రసారమయ్యాయి.. అయితే.. తాము ఆ ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో నిజం లేదంటూ చెప్పింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో చాలా మంది దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం..

**(మొదటిపేజి తరువాయి)** పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలపడంతోపాటు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విశ్వాసం మరోమారు రుజువైందంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**పవన్ కల్యాణ్ ప్రకటన..** “2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో



సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికీ, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోదీ పై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హెూమ్ శాఖామంత్రి అమిత్ షా దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారు.” అంటూ పవన్ కల్యాణ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జె.పి.నడ్డా, బీజేపీ, మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలని పవన్ కల్యాణ్ ప్రకటనలో తెలిపారు.

## అందుకే ఢిల్లీలోనూ ఏపీ మాదిరి ఫలితాలు..

**ఎంపీ అరవింద్ కీలక వ్యాఖ్యలు**

**ఢిల్లీలో కమలం వికసించింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. అయితే ఈ గ్రాండ్ విక్టరీ వెనక మాస్టర్ మైండ్ స్ట్రాటజీ అమలు చేసింది బీజేపీ అధిష్ఠానం. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతలు అప్పగించింది. ఆప్ కంచుకోటలను బద్ధలు కొట్టింది.**

ఢిల్లీలో కమలం వికసించింది. 27 ఏళ్ల తర్వాత అక్కడ అధికార పగ్గాలు సొంతం చేసుకుంది. మొత్తం 70 స్థానాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాలు కైవసం చేసుకుంది. ఈ విజయంతో దేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన వ్యూహ రచనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా కీలకంగా వ్యవహరించారు. ఢిల్లీలో పార్టీ ఘన విజయం వెనుక పనిచేసిన కీలక వ్యూహరచన బృందంలో తాను భాగస్వామ్యం కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఉచిత పథకాలు మాత్రమే గెలిపిస్తాయనుకోవడం పొరపాటుని.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమితో ఇదే నిరూపణ అయ్యిందని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించిన తర్వాత ఉచితాలు ప్రయోజనకరం అన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి అరవింద్ టీవీ9తో మాట్లాడుతూ మౌలిక వసతులు లేనప్పుడు ఎన్ని ఉచితాలిచ్చినా ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ మాదిరి ఫలితాలే వస్తాయన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరును చూసే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిపించారని ధర్మపురి వ్యాఖ్యానించారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఢిల్లీ అసెంబ్లీ గెలవకపోవడం పార్టీకి ఒక లోటుగా ఉండేది.. ఇప్పుడది తీరిపోయిందన్నారు. ఎన్నికల వ్యూహ బృందంలో తనను చేర్చి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన జంగ్‌పురా, ఆర్కేపురం నియోజకవర్గాల్లో బీజేపీ గెలవడం ఆనందకరమన్నారు. మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను ఓడించడం సాధారణ విషయం కాదన్నారు. ఆ నియోజకవర్గంలో మొత్తం మైనారిటీలు 18% ఉన్నారని గుర్తుచేశారు. వ్యూహాత్మకంగా పనిచేసి గెలుపు కోసం కృషి చేశామన్నారు. ఢిల్లీ సీఎం ఎవరన్నది బీజేపీ పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించి 27 ఏళ్ల విరామం తర్వాత అక్కడ అధికార పీఠాన్ని సొంతం చేసుకుంది. అధికార ఆప్ కేవలం 22 స్థానాలకు పరిమితమయ్యింది.

## ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం..!!

**ప్రతిపక్షహెూదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే**

**ఢిల్లీలో బీజేపీ గెలుపు చరిత్రాత్మకమని అన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చెప్పారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయని.. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు.**

కొందరు నాయకుల సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు%ా% ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు



ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేజ్రీవాల్ హయాంలోని ఢిల్లీ మోడల్ ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా అభివర్ణించారు చంద్రబాబు. మౌలిక వసతుల గురించి పట్టించుకోకుండా ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారన్నారు. ఏపీలోని లిక్కర్ కుంభకోణం ముందు ఢిల్లీ లిక్కర్ స్కామ్ చాలా చిన్నదని అన్నారు చంద్రబాబు. వైసీపీ హయాంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయన్నారు చంద్రబాబు. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు. ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకమన్న సీఎం చంద్రబాబు.. వాయు కాలుష్యంతో పాటు.. రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయిందన్నారు. చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు.. మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారన్నారు. కొందరు సంక్షేమం పేరుతో అవినీతి చేశారని.. ఏపీకి ఢిల్లీకి చాలా పోలికలు ఉన్నాయని.. బటన్ నొక్కే మోడల్ ఢిల్లీలోనూ విఫలమయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చంద్రబాబు చెప్పారు.

**ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే..** మోదీ మోడల్ బాగుంది కాబట్టే గుజరాత్‌లో ఐదుసార్లు గెలిచారని.. అలా సుస్థిరత అభివృద్ధికి ఏ నాయకుడైనా ప్రయత్నించాలని చంద్రబాబు చెప్పారు. అలాకాకుండా 2.%ా% అని మాట్లాడితే అదొక మానసిక హింస అవుతుందన్నారు. మళ్లీ వాళ్లొస్తారనే మానసిక వేదన ప్రజలకు ఉండకూడదంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే.. ప్రతిపక్షహెూదా కావాలంటే 10% సీట్లు దక్కాల్సిందే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రత్యేక వరద కాలువతోనే అనుసంధానం మేలు

**‘గోదావరి-బనకచర్ల’పై ముఖ్యమంత్రికి విశ్రాంత ఇంజినీర్ల సంఘం లేఖ**

**అమరావతి:** ‘రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టదలచిన గోదావరి-బనకచర్ల అనుసంధానం ప్రత్యేక వరద కాలువతోనే చేపట్టాలి. ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం మరిన్ని మార్పులు చేయాలి. అటు సోమశిలకు, ఇటు బనకచర్ల రెగ్యులేటర్‌కు నీళ్లు తీసుకెళ్లేలా ఈ అనుసంధానం ఉండాలి’ అని నవ్యాంధ్ర విశ్రాంత ఇంజినీర్ల సంఘం సీఎం చంద్రబాబుకు లేఖ రాసింది. ఆ సంఘం అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరరావు తదితరులు ఈలేఖను సీఎంకు పంపారు. అందులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. పోలవరం కుడి కాలువను వెడల్పు చేసి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచడం ఇబ్బందికరం. పోలవరం కుడి కాలువను వెడల్పు చేయాలంటే ఆ కాలువ ద్వారా నీళు ఇవ్వాల్సి ఉన్నందున 5 నెలలే పని చేసుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కట్టడాల సామర్థ్యం పెంచకుండా ఈ కాలువ ప్రవాహ సామర్థ్యం పెంపూ సాధ్యం కాదు. పోలవరం కుడి కాలువ నుంచి ప్రకాశం బ్యారేజికి మళ్లించే అదనపు నీళ్లలో ఎగువ రాష్ట్రాలు వాటాలు కోరతాయి. అందువల్ల ఈ ప్రాజెక్టులకు ప్రత్యేక వరద కాలువ తవ్వడం మేలు. తాడిపూడి కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచి 5,000 క్యూసెక్కులతో ప్రవాహమార్గంలో ఉన్న రైతుల అవసరాలు తీర్చాలి.

## నాయకులే కీచకులై ప్రజలని...
# దోచుకుంటున్న వైనం

**ప్రజల అభివృద్ధి కోరుకునే నాయకులే ప్రజల శ్రమనిలాక్కుంటున్నా**

**పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**ఉదయగిరి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** వెనుకబడిన వర్గాల ప్రజలును, వెనుకబడిన ప్రాంతాల ప్రజలను, అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వాలు అమానవేయమైన



పద్ధతుల ద్వారా మరింత అసమానతలకు గురిచేస్తూ పని లేక, ఆదాయం లేక, ఉపాధి లేక, నీరు లేక, ట్రాన్స్పోర్ట్ సౌకర్యాలు లేక, విద్య వైద్యం అందుక, చావు బతుకుల్లో కొట్టమెట్లాడుతూ, వారి జీవితాలను అత్యంత దురదృష్టకరమైన పరిస్థితుల్లో స్వాతంత్రం వచ్చిన 76 సంవత్సరాలకు కూడా ఈ ప్రభుత్వాలకి ఒక విధాన నిర్ణయం, డబ్బున్న వాడికి ఊడిగం చేస్తూ, వారికి అనుకూలంగా ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు అప్పులు తెచ్చి, వ్యవసాయదారితంగా ఈ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారస్తులు, ఉద్యోగులు విద్యార్థులు అభివృద్ధికి కృషి చేయకుండా కేవలం అమరావతి, పోలవరం ప్రాధాన్యతని, డెల్టా ప్రాంతాలకు మాత్రం బడ్జెట్ను మొత్తం కేటాయించి, నాలుగు దశాబ్దాల కింద ప్రారంభించిన వెనుకబడిన ప్రాంతాలను చిన్న చూపుగా, అసలు ఈ ప్రాంత ప్రాజెక్టులకు కేటాయింపులు లేకుండా చేస్తూ , బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్ని మరింత అభివృద్ధి చేస్తూ బుల్లెట్ ట్రైన్లు, సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం బడ్జెట్ కేటాయించడం దారుణమైన విషయమని, ఇది అత్యంత తీవ్రమైన వివక్షకు దారితీసి, ప్రజల్లో అసంతృప్తిని మరింతగా పెంచే వైపు ప్రాంతాల వారి విద్వేషాలు సృష్టించి , ఈ ప్రాంతానికి ఏదో చేస్తున్నట్టుగా ప్రాజెక్టుల పేరుతో పేపర్ ప్రకటనలకు పరిమితమై హడావుడి చేస్తూ, అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముంచేత్తుతూ, ప్రభుత్వం చేసే చర్యలను ఈ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ చైతన్యవంతం అవుతున్నారని ఉదయగిరి జడ్పిటిసి మోడీ రామాంజనేయులు అన్నారు. దీన్ని తక్షణం ప్రభుత్వం పునరాలోచించి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ఒక సమగ్ర నివేదికను తయారు చేసి ప్రజల అసంతృప్తిని తగ్గించేందుకు తగిన న్యాయపరమైన విధానాలు అవలంబించాలని, అట్లుగాని పక్షంలో ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు తమ అధికారంతో అక్రమ మార్గాల ద్వారా అంతులేని అవినీతికి పాల్పడుతూ, వందల కోట్లు అక్రమ సంపాదనకు అలవాటు పడి ప్రజలను గాలికి వదిలేసి ఓటేసిన, గెలిపించిన ప్రజల తరపున కాక, తమ స్వప్రయోజనాలు పరమావధిగా భావిస్తూ, ఈ ప్రాంతాలను వారి యొక్క సమస్యలను, వెనుకబడిన వర్గాల వారిని ఆగ్రహానికి గురి చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా తక్షణం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయటం, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ను, అలాగే సీతారాం సాగర్ ను, సోమశిల హై లెవెల్ కెనాల్ ను పూర్తి చేయడానికి ప్రజాప్రతినిధులు , అధికారులు చొరవ తీసుకొని తక్షణమే బడ్జెట్ కేటాయింపులు ఈ ఫిబ్రవరి నెలలో కేటాయింపులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని అప్పుడు ప్రజలకు ప్రభుత్వాలే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.

## గోరంట్లలో భాజపా శ్రేణుల సంబరాలు


**గోరంట్ల ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడంతో శనివారం గోరంట్ల పట్టణ కేంద్రంలో పార్టీ శ్రేణులు



సంబరాలు చేసుకున్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో గోరంట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచి భారత్ మాతాకీ జై నినాదాలతో భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ఎన్డీఏ కూటమి మరిన్ని విజయాలు సాధించాలని ఢిల్లీ విజయం వైపు నడిపించిన బిజెపి నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులందరికీ ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మేదర్ శ్రీనివాసులు, వెంకటాచలం,ముంతాజ్, కాటేపల్లి నరేష్, వడల్ చంద్ర రెడ్డి, శంకర్, జెకె జగన్, లక్ష్మారెడ్డి, నరసింహులు,కాచర్ల హరీష్, లక్ష్మీనరసు,అశోక్ మాస్టర్, కుర్ర ఆంజనేయులు,వెంకటేష్, కళ్యాణ్, ముద్దుకృష్ణ,బజంత్రీ నాగరాజ్,మాల సూరి తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న చెన్నకేశవరెడ్డి

**పామిడి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** అల్లంపల్లి గ్రామ సర్పంచ్ నారాయణస్వామి అక్క నూతనంగా ఇల్లు నిర్మించారు మీరు కచ్చితంగా గృహప్రవేశానికి రావాలని




చెన్నకేశవరెడ్డిని ఆహ్వానించారు అందులో భాగంగానే శనివారం కత్రిమల చెన్నకేశవరెడ్డి వారి బృందం గృహ ప్రవేశంలో పాల్గొన్నారు అనుంపల్లి గ్రామ సర్పంచ్ నారాయణస్వామి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నాకెందుకు ధన్యవాదాలు ఇక్కడ రావడం నా బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రామచంద్ర,తుల్లాబాయ్, చెన్నకేశవులు,ఎర్రగుడి సుధాకర్,సుంకన్న, శ్రీనివాసులు ,నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# భారీ మెజారిటీతో ఇవ్వాలి

**ఈతకోట ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** ఈ నెల 27 న జరుగనున్న ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ



ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పట్టభద్రులంతా ఎన్డీయే కూటమి అభ్యర్థికి పట్టంకట్టాలని కోరారు. గ్రామంలో పట్టభద్రులను కలసి తమ ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి నాయకులంతా కలసి కట్టుగా పని చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించిన విధంగా పేరాబత్తుల రాజశేఖరాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంకా దహన కార్యక్రమంలో అలరించిన తెదేపా, వైకాపా నేతలు

**పక్కపక్కనే కూర్చుని నాయకులకు ఆశ్చర్యం కలిగించిన నాయకులు**


**హొళగుంద ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మండలం లోని పలు గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ వేడుకలలో భాగంగా అందరినీ అలరించే లంకా దహన కార్యక్రమం శనివారం భక్తుల కోలాహలాలు నడుమ వైభవంగా కన్నుల పండుగగా సాగింది. ఈ నేపథ్యంలో లంకా దహన కార్యక్రమం వీక్షించటానికి వచ్చిన తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



పక్కపక్కనే కూర్చుని అందరిని ఆశ్చర్య చకితులను చేశారు. అంతేకా కుండా ఇరువురు కలిసి టపాసులు వెలిగించి, చూపరులను ఆకట్టుకున్నారు. ఆలూరు సిఐ వెంకటాచలపతి, ఎస్సైలు చంద్ర సతీష్ కుమార్ బాల నరసింహులు ప్రొఫెషనరీ ఎస్సై మహబూబ్బాషా పోలీసులు స్పెషల్ పార్టీ మొత్తం 55 మంది దాకా కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, నాయకులు బాబి, మిక్కిలినేని శ్రీనివాసులు,ఎన్సి శివ ప్రసాద్, విజయ్, ఆలూరు హెూనూరు వలి, వైకాపా నాయకులు శ్రీ రాములు,సర్వర్ ఖాన్,గిరి, మౌనేష్, షఫీ ఉల్ల, హనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రారండోయ్ పండుగ చేద్దాం...వేడుక చేద్దాం

**మహానంది ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** రారండోయ్ పండుగ చేద్దాం..వేడుక చేద్దాం...ఆ కామేశ్వరి అమ్మకు,శివయ్యకూ పెళ్లి రారండోయ్... రా...రండోయ్...ఉమ్మడి కర్నూలు



జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో ఈనెల 26 న మహా శివరాత్రి బ్రహ్మోత్సవా లకు భక్తులకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రికలు విడుదల చేసిన కార్యనిర్వాహ అధికారి నల్లగాలువ శ్రీనివాసరెడ్డి దేవస్థానంలో అలంకార మండపం వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 22వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ మధు, శశిధర్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ప్రాంత ప్రజలకు గుండె సంబంధిత
# ఆధునిక వైద్య చికిత్స


**ఉదయగిరి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ఉదయగిరి మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ మధ్యకాలంలో గుండెపోటుకు గురి అయ్యి సరైనటువంటి వైద్య సహాయం అందక ఆకస్మిక మరణానికి గురి గురవుతున్నారని,



ఉదయగిరి జన విజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు దస్తగిరి అహ్మద్ మరియు గాజులపల్లి రామిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉదయగిరి ప్రాంత ప్రజలందరూ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే ఉదయగిరి గవర్నమెంట్ హాస్పిటల్లో ఈ సి జి సౌకర్యంతో పాటు, గుండెపోటు వచ్చినప్పుడు దానికి సంబంధించి అవసరమైన ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉందన్నారు . కనుక ఈ విషయం తెలియక చాలామంది ప్రజలు దూరప్రాంతాలకు ట్రీట్మెంట్ కోసం వెళ్తూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాబట్టి ఉదయగిరి గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉన్నటువంటి ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకొని, సద్వినియోగం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు దస్తగిరి అహ్మద్ మరియు గాజులపల్లి రామిరెడ్డి తెలియజేశారు.

## నూతన వధూవరులను...
# ఆశీర్వదించిన ప్రముఖులు

**సి.బెలగల్ ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన సందుల శ్రీనివాసులు కుమారుడి వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ



కుడా చైర్మన్ కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ సందుల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ మహెూత్సవ కార్యక్రమానికి పోలకల్ గ్రామంలో సోమప్ప దేవాలయం నందు పెళ్లికి హాజరైన మాజీ కుడా చైర్మన్,కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ , నూతన దంపతులను ఆశీర్వదించి అనంతరం నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి బెలగల్ ఎంపీపీ మునెప్ప, అధికార ప్రతినిధి పోలకల్ ప్రభాకర్ రెడ్డి, సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, కోడుమూరు బూత్ కమిటీ అధ్యక్షులు గుజ్జల లక్ష్మి కాంతారెడ్డి, కోడుమూరు బీసీ సెల్ అధ్యక్షులు నరసింహులు, పులి రాజు, కొండయ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల నందు బియ్యం తూకాలలో
# మోసాలు అరికట్టండి:సిపిఐ డిమాండ్

**హిందూపురం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని సిపిఐ కాలనీ నందు స్టోర్ డీలర్ ప్రజలకు తక్కువ తూకాలు వేస్తుప్రజల ను మోసం చేస్తున్నారని వెంటనే ఇలాంటి



వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సిపిఐ నాయకులు వినోద్ కుమార్. విషయం తెలుసు కొన్న సి ఎస్ డి టి ఘటన స్థలానికి చేరుకుని షాపును ఇలాగే నిర్వహిస్తే సీజ్ చేస్తామని షాప్ యజమానులకు హెచ్చరించడం జరిగింది. అయితే ఇలాగే వేస్తామని మాకు ఖాటాలో తూకాలు తక్కువ వస్తున్నాయని బాధిత స్టోర్ డీలర్ అత్తగారు లబ్ది దారులతో మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటున్నారు.ప్రతి చోట ఇలాగే పెద్ద ఎత్తున మోసం జరుగుతున్నది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి వెంటనే ఇలాంటి వాటిపైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ సమస్య ను ఇలాగే కొనసాగిస్తే తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పంపిణీ ప్రజలకు జరగాలని ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ బియ్యం పక్కదారి పడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్న సందర్భంలో ఇలా తూకాలు తక్కువ వేయటం బాధితులకు తూకాలు తెలియకుండా వేయటం జరుగుతున్నదని ఇలాంటి వాటిపై ప్రభుత్వ అధికారులు కఠినంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బాధితులు ఆసియా భాను, యాస్మిన్, అనూష,అస్మా, శాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని కోనసీమలో ఏడువారాల వెంకన్న గోవింద స్వరాలు

**శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్న భక్తులు**

**వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మరింత ఆలోచన చేయాలంటూ వేడుకుంటున్న భక్తులు**







**ఆత్రేయపురం ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** పచ్చని కోనసీమలో ఏడు వారాల వెంకన్న నామస్మరణం గోవిందా గోవిందా అంటూ మారుమ్రోగింది. కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. భీష్మ ఏకాదశి రోజు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సుధీర ప్రాంతాల నుండి వారి మొక్కిన చెల్లించుకునేందుకు రాత్రివేళ కాలనడకన నడిచి వచ్చారు. విశిష్ట గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేశారు. ఆలయ అధికారి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. అలాగే భక్తులకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. లడ్డు వివిధ దర్శనాల ద్వారా స్వామి వారి ఆదాయం శనివారం ఒక్కరోజు 47,25,206 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు. స్వామివారి భక్తుల దర్శనం విషయంలో మరింత ఆలోచన చేయాలంటూ భక్తులు వేడుకుంటున్నారు. శనివారం ఒక ప్రత్యేకమైన రోజుగా భక్తులు నమ్ముతూ ఉంటారు. కాబట్టి అదే రోజు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ దర్శనం భక్తులకు ఇబ్బందిగా మారుతుంది. మరి కొంతమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వస్తున్నాము ఆ వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడం, వెనకాల క్యూ లైన్ లో ఉన్న భక్తులకు సరిగా కనబడటం లేదంటూ భక్తులు వాపోతున్నారు. ఈ విషయంపై భక్తుల మనోభావాలు దర్శనానికి వచ్చిన భక్తులు కలత చెందకుండా, మరింత దర్శన భాగ్యం కల్పించాలని భక్తులు వేడుకుంటున్నారు.

సూర్య

ఆదివారం 09 ఫిబ్రవరి, 2025

### ఢిల్లీలో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై

# బీజేపీ జెండా

**బిజెపి ఘనవిజయం సందర్భంగా స్వీట్లు పంచి విజయోత్సవాలు**

**ప్రజా పాలనకు పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు**

**యు.వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షుడు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** దేశ రాజధాని బిజెపి ఘనవిజయం. భారతీయ జనతా పార్టీ ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు



ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ సూచనలతో మండల కేంద్రం ఆత్రేయపురంలో స్థానిక కాలువ రేవనందు భారతీయ జనతా పార్టీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా స్వీట్లు పంచుతూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ రాజధాని ప్రజా పాలనకు పట్టంకట్టి బిజెపిని ఘనవిజయంగా గెలిపించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా 27 సంవత్సరాల తర్వాత మళ్లీ ఢిల్లీ గడ్డమీద బీజేపీ జెండా రెపరెపలాడిందని, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తుగా ఓడిపోయాయని, ప్రజలు నీతికి నిజాయితీకి, మంచి పాలనకు ఓటు వేసి బిజెపిని గెలిపించారని ఆయన అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మంచి కార్యక్రమాలు, దేశ అభివృద్ధి, అదేవిధంగా ప్రజాపాలన అంశాలపై ప్రజలు ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల మాజీ అధ్యక్షుడు నడుంపల్లి సుబ్బరాజు, బిజెపి మండల ప్రతినిధి అల్లు భాస్కరరావు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడవెల్లి రాంబాబు, మండల యువమోర్చా అధ్యక్షుడు తాడాల సుబ్రహ్మణ్యం, వాడపల్లి బూత్ అధ్యక్షులు పడాల నాగేశ్వరరావు, అల్లు రామకృష్ణ, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ముద్రగడ పద్మనాభం ని పరామర్శించిన...

# మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**ముద్రగడ ఇంటి మీద జనసేన కార్యకర్త దాడి హేయమైన చర్య చిర్ల జగ్గిరెడ్డి**

**రావులపాలెం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం గారిని కిర్లంపూడి ఆయన స్వగృహంలో కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు





చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. జగ్గిరెడ్డి తో పాటు కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు వచ్చి ఆయనకు సంఘీభావం తెలిపారు. పద్మనాభం ఇంటికి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఆయనే స్వయంగా దగ్గరుండి అల్పాహారం అందించారు. అనంతరం కిర్లంపూడి లో ఆయన స్వగృహం వద్ద జరిగిన మీడియా సమావేశంలో చిర్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ఉన్న దుండగులు పద్మనాభం ఇంటి మీద దాడి చేయడం హేయమైనా చర్య అన్నారు. దాడి జరిగిన తర్వాత నుంచి ఈరోజు వరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ గారు ఈ దాడి గురించి స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఎక్కడో ఎండిఓ మీద జరిగిన దాడికి పవన్ కళ్యాణ్ అక్కడి వరకు వెళ్లి దాడిని ఖండించారు. కనీసం ఇక్కడ దగ్గరలో ఉన్న ముద్రగడ పద్మనాభం గారి మీద దాడి జరిగితే కనీసం స్పందించకపోవడం బాధాకరం అన్నారు.

### వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనపై

# అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా హాజరైన రైల్వే కోడూరు న్యాయమూర్తి పీజే తేజ సాయి**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టంపై వ్యక్తి చాకిరి నిర్మూలన దినోత్సవం ఉద్దేశించి ముందస్తుగా ఏపీఎండిసి ఉద్యోగస్తుల




సమావేశపు గది నందు ఏపీఎండిసి సిపిఓ సుదర్శన్ రెడ్డి లీగల్ అడ్వైజర్ మంకు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏపీఎండిసి కార్మికులకు అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు న్యాయమూర్తి పి జె సాయి తేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి తేజ మాట్లాడుతూ పరిశ్రమలలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాలన్నీ కార్మిక చట్టాలను పాటించాలన్నారు అనంతరం ఏపీఎండిసి లీగల్ అడ్వైజర్ సీనియర్ న్యాయవాది ఏ జి పి మంకు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రదేశ్ రాష్ట్రంలో కడప జిల్లాలో మైనింగ్ శాఖలు శ్రమలలో ప్రైవేటు యాజమాన్యాలలో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఉన్నారని రెవెన్యూ విద్యా వైద్యం పోలీస్ ఉన్నతాధికారులు అంతా కూడా వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని పెట్టాలను గౌరవిస్తూ కార్మికుల దగ్గర పనిచేయించుకోవాలని సూచించారు వెట్టి చాకిరి ప్రతి ఒక్క కార్మికుడు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు కార్మికుల శ్రమను ఎవరు దోపిడీ చేయలేరని ఈ సందర్భంగా కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెంకటరామరాజు, శంకరయ్య వారి పల్లి ఎస్సై మహేష్, పీఎండిసి మంగంపేట ఎస్సై మహేష్, ఎండిసి అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

### రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో

# పారిశ్రామికంగా కావలి అభివృద్ధి

**యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు..స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పొందేలా కృషి**

**ఈ ప్రాంత యువత, విద్యార్థులందరూ ఈ పరిశ్రమలను సద్వినియోగం చేసుకోవాలి**

**కావలి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం:జిల్లా కలెక్టర్ ఆనంద్**

**నెల్లూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్**

రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో







కావలి పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందనుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. తొలుత కావలి ఎన్టీఆర్ సర్కిల్ లోని ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు. ఎమ్మెల్యే కృష్ణా రెడ్డి ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ ను చాలా గొప్పగా తీర్చిదిద్దారని కలెక్టర్ కొనియాడారు. కావలి వెంగళరావు నగర్ లోని రూ కోటి రూపాయలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. అనంతరం కొత్త శివాలయం నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రూ. 1.60 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో కావలి ముఖచిత్రం పూర్తిగా మారనుందన్నారు. రామాయంపట్నం పోర్టుకు అనుసంధానంగా బిపిసిఎల్ రిఫైనరీ, ఇండోసోల్ సోలార్ ఎనర్జీ ప్లాంట్ వంటి అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, ఈ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువత అందరూ కూడా స్కిల్ నైపుణ్యాలు మెరుగుపరుచుకుని పోర్టు ఆధారిత పరిశ్రమల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టుకు అత్యంత దగ్గరగా ఉన్న పట్టణం కావలి అని, బయట ప్రాంతం వారు వచ్చి ఉద్యోగాలు చేసే విధంగా కాకుండా కావలి పట్టణంలోని నిరుద్యోగ యువత, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ ఐటిఐ, ఇతర వృత్తి నైపుణ్యాలు గల కోర్సులను నేర్చుకొని ఈ ప్రాంతం వారే పోర్టు ఆధారిత పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలని సూచించారు. కావలి ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, కావలి ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు అనుసంధానంగా ఈ కేంద్రం పనిచేసేలా చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. కావలి పట్టణంలో ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, మరీ ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో పేదల కష్టాలు తొలగించేందుకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కావలి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వపరంగా ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు కావలి పట్టణంలోని ప్రభుత్వ భూముల్లో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించేందుకు, తద్వారా వచ్చే ఆదాయాన్ని కావలి మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించేలా కృషి చేస్తామని చెప్పారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇతోధికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారి కృషి సహకారం వలనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. కావలి పట్టణ అభివృద్ధికి అడిగిన వెంటనే కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో షాదీ మంజిల్ నిర్మాణం, కాలువలో పూడికతీత పనులు, పలు రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు వివరించారు. కావలి ప్రాంత యువత స్కిల్ ట్రైనింగ్ కోసం సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటుచేసి ఒక సంవత్సరం పాటు వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో వారికి శిక్షణ అందించి పలు పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేలా కృషి చేస్తామని చెప్పారు. 2008లో ఈ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు అయిందని, అప్పటి నుంచి కూడా కనీస సౌకర్యాలు లేక గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంత ప్రజలు అనేక కష్టాలు పడ్డారని చెప్పారు. వారందరి కష్టాలను గుర్తించి నుడా నిధులతో 8వేల కుటుంబాలకు సౌకర్యవంతంగా ఉండేలా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఇంద్రమ్మ కాలనీలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.

**కావలి పట్టణ అభివృద్ధికి నుడా నిధులు**

**: నుడా చైర్మన్ కోటంరెడ్డి**

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, కష్టాల నుంచి ఎదిగిన వ్యక్తి కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అని, అలాగే నిత్యం ప్రజలతో మమేకమయ్యే అధికారిగా యువ కలెక్టర్ ఆనంద్ ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. కావలి ప్రాంతంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందన్న నుడా చైర్మన్, కావలి ప్రాంతం అభివృద్ధికి నుడా నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావలిలో ఇందిరమ్మ కాలనీలో రోడ్డు నిర్మాణం తో పాటు అవసరమైన పనులకు నుడా నిధులను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే, నుడా చైర్మన్ అందజేశారు. కావలిలోని టిడ్కో గృహ సముదాయాల్ని ఎమ్మెల్యే, నుడా చైర్మన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కాలనీలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం కాలనీలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ బ్రిజిత, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### శిల్పారామంలో వారాంతపు

# సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్:** సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం



సాయంత్రం 5.45 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కోలా ప్రసాద్ వారి సహకారంతో మాష్టర్ సూర్య కుమార్, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి చిన్నారులచే జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## దశదిన కర్మలకు హాజరైన మాజీ ఎంపీటీసీ రామూర్తి

**మణుగూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** పట్టణంలోని సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు దశదిన కర్మలకు మాజీ ఎంపీటీసీ రావులపల్లి




రామూర్తి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికి తెలిసిందే. శనివారం దశదిన కర్మలు కావడంతో సీనియర్ రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ మద్రి బాలకృష్ణ, అడ్వకేట్ గద్దల సాంబశివరావు, జర్నలిస్ట్ కనుకు రమేష్, సింగరేణి కార్మికులు కాజీపేట కృష్ణ, కుమార స్వామి, మునిగాల రమేష్, సురేందర్, మేకల ఈశ్వర్, జి కుమార స్వామి పాల్గొని నివాళులు అర్పించారు.

### విద్యుత్తు ఉత్పాదన గురించి విద్యార్థులకు...

# అవగాహన కల్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**సెయింట్ జేవియర్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలో





సెయింట్ జెవిఆర్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యుత్తు ఉత్పాదన లోని రకాల గురించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇబ్రహీం పట్నంలోని సెయింట్ జేవియర్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ను శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవిద్యుత్ ప్లాంట్లు, అణు విద్యుత్ ప్లాంట్లు, బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, చమురు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సహజ వాయువు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సౌర విద్యుత్ ప్లాంట్లు, పవన శక్తి విద్యుత్ ప్లాంట్ల ద్వారా విద్యుత్తు ఉత్పాదన జరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ యూనిట్లకు సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, సూచించారు. విద్యార్థిని, విద్యార్థులు తమదైన శైలిలో అనేక పరికరాలు తయారు చేసి ఈ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో ఉంచారు. వారి ప్రయోగాలను శాసనసభ్యులు కృష్ణప్రసాదు వీక్షించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థులలోని ప్రతిభా పాటవాలు, సృజనాత్మకత ఇలాంటి ప్రదర్శనల ద్వారా మరింత వెలుగులోకి వస్తాయని శాసనసభ్యులు కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కి ఘనంగా స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సిసి రోడ్డు నాణ్యతను పరిశీలించిన

# పిఆర్‌డిఈ బాల నరసింహులు



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 8 సూర్య న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో 42 లక్షల రూపాయలతో రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్ ప్రవీణ్ సిసి రోడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఆర్ డి ఈ ఈ కాంట్రాక్ట్ పనులలోని నాణ్యత ప్రమాణాలను పరిశీలించి ఇచ్చిన ఒప్పందం ప్రకారం పనులను నాణ్యతవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు

# ప్రజా సమస్యల పరిష్కార ప్రజా వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

### రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల టౌన్ ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ప్రజాసమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు





ప్రజల నుంచి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించి త్వరితగతిన వాటి పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను గాలికివదిలేసి పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి గత పాలకులను కలిసే పరిస్థితే లేకపోవడంతో దళారులను నమ్మి మోసపోయరన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ సంక్షేమ రాజ్యం నిర్మిస్తూన్నామన్నారు. నంద్యాలలో తానే స్వయంగా ప్రతి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు (పింఛన్లు , ఇంటి స్థలాలు , రేషన్ కార్డులు) లకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని తానే స్వయంగా నమోదు చేసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# హెబ్బటం గ్రామంలో రెండు గడ్డివాములు దగ్ధం

**హొళగుంద ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన






వివరాల మేరకు హరిజన చిన్న ఈరన్న ఎస్వి సవారప్పలకు సంబంధించిన రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వ్యాపించే లోపే స్థానికులు ఘటనా స్థలానికి మంటలను ఆర్పటానికి ప్రయత్నించారు. అదేవిధంగా ఫైర్ ఇంజన్ సిబ్బంది సైతం ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని మంటలను ఆర్పారు. కొంతమేర గడ్డి కాలిపోగా మిగతా గడ్డిని ఫైర్ ఇంజన్ సిబ్బంది స్థానికులు కాపాడే ప్రయత్నం చేశారు.

## శ్రీ నవ లక్ష్మీ నరసింహ...

# విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**గుత్తి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** మండలంలోని కరిడికొండ గ్రామంలో నూతన నవ లక్ష్మీ నరసింహ స్వామి ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఏకాదశి శనివారం



అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ నవ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ ఆంజనేయ స్వామి సంప్రోక్షణ, ద్వజస్థంభ, కళశ ( శిఖర ) ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున 4.32 నిమిషాలు నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఓం నవ లక్ష్మీ నారసింహాయ అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ప్రతిష్ట అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు ఆలయ కమిటీ వారు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

# (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం



**కర్నూలు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ఈనెల 10 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ఉత్తమ భోదనోపకరనాలుగా శ్యామ్ ఎంపిక

### అభినందించిన విద్యాశాఖ అధికారులు తోటి ఉపాధ్యాయులు

**ఆత్రేయపురం 08సూర్య న్యూస్ :** తన మాటలతో ఎదుటివారిని నవ్విస్తూ ఆనందపరిచే చింత శ్యాముకు గౌరవ బహుమతి లభించింది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ 9వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన భోదనోపకరనాలు పోటీలలో ఉత్తమ భోదనోపకరనాలుగా ఆత్రేయపురం మండలం చెందిన మెర్లపాలెంలో నెంబరు 1 ప్రాథమిక పాఠశాలలో డిప్యుటేషన్ పై పనిచేస్తున్న చింతా శ్యామ్ కుమార్ చిన్నారులకు గుణాత్మక విద్యా కొరకై తయారు చేసి మ్యాజిక్ ద్వారా విద్యా భోధన అనే భోదనోపకరనాలు ఉత్తమ జిల్లా స్థాయి భోదనోకరనాలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి రాంబాబు చేతుల మీదుగా





శ్యామ్ బహుమతి ని అందుకున్నారు. శ్యామ్ ను జిల్లా విద్యాశాఖాధికారి షేక్ వలి భాష, ఆత్రేయపురం మండల విద్యాశాఖాదికార్లు వి.వరప్రసాద్, మచ్చ సాహెబ్ లు అభినందించారు.

## ప్రకృతి సేద్యంలో ఘనజీవామృతం

# ఘనమైన ఎరువు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో బి మల్లికా మేడం ఆధ్వర్యంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది మండల



ఇన్చార్జి ఎంసీఏ బుల్లయ్య బాలెడ్డి పల్లె పంచాయతీలో ఎన్ కుమార్ అనే మహిళ రైతు బొప్పాయి పంటకు ఘన జీవామృతం చేయడం జరిగినది ఘనజీవామృతం ప్రిపరేషన్ డ్వాక్రా మహిళా రైతులు హాజరడం జరిగినది ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయంలో అవగాహన కొరకు తెలియజేస్తున్నాము ఘనజీవామృతము నాటు ఆవు10 కేజీల పేడ పది లీటర్లు ఆవు మూత్రము ఘనజీవామృతము తయారవుతుంది దీనివల్ల సూక్ష్మజీవులు ఏడడుగులు మట్టిలో ఉంటాయి అవి ఆహారం కొరకు ఈ ఘన జీవామృతం కు వచ్చి మన భూమిని అంతా కూడా గుల్లబారుస్తుంది దీనివల్ల పంటకు అనేక రకాల ఉపయోగపడుతుంది కనుక ప్రతి రైతు కూడా ఇదేవిధంగా చేయాలని తెలియజేస్తున్నాము దీనివల్ల భూమాత ఆరోగ్యంగా ఉంటుంది కనుక ప్రతి రైతు కూడా నాటాకు మూత్రంతో నా ఆటో పేడుతూ చేయాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ఐ సి ఆర్ పి ఆర్ రత్నమ్మ ఎంసీఏ బుల్లయ్య హాజరడం జరిగినది.

# దేశ రాజధానిలో కమల వికాసం

### ఆప్‌ను తిరస్కరించిన ప్రజలు..భాజపాకు ఘన విజయం

### బిజెపి జిల్లా కార్యాలయంలో సంబరాలు

**నెల్లూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు మార్పును కోరుకున్నారనీ ఆప్ పార్టీని ఖండించి, భాజపాకు విశ్వాసంతో ఓటు వేశారనీ బిజెపి జిల్లా






లోనే పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని స్పష్టంగా నిరూపించాయని ,అధికార పార్టీ వైఫల్యాలు, మోసపూరిత హామీలు, పాలనా దౌర్భాగ్యం నేపథ్యంలో, ఢిల్లీ ప్రజలు భాజపా నాయకత్వాన్ని గట్టిగా బలపరిచారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది అని ,ఆప్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తోంది, కానీ భాజపా మాత్రం అభివృద్ధి, పారదర్శక పాలన, జాతి ప్రగతికి కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. “ఢిల్లీ ప్రజలు భాజపాకు పట్టం కట్టడం భారత రాజకీయాల్లో గణనీయమైన మలుపు. ఈ విజయం ప్రజల ఆశయాల విజయంగా నిలుస్తుంది. భాజపా పాలన అంటే అభివృద్ధి, శుభపాలన, ప్రజా సంక్షేమం అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు మోదీ నాయకత్వాన్ని నమ్ముతున్నారు! అని హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుతో ఢిల్లీలో కొత్త రాజకీయ హెూరును భాజపా సృష్టించిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజానీకానికి భాజపా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి

# ఆలయానికి భక్తుల వివరాలు

**ఆత్రేయపురం ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు





పురుషురూపం వెనకాల స్త్రీ రూపం కలిగి స్వయంభుగా వెలసిన ర్యాలీ జగన్మోహిని గోపాల కేశవ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విరాళం అందజేశారు. గుంటూరు కు చెందిన గ్రంధి నాగార్జున్, మెహెర్ సమీర దంపతులు కలిసి, స్వామి వారి అన్నదాన పధకమునకు రూ.10,116 రూపాయలు ఆలయ అధికారులకు అందజేయగా, రాజమహేంద్రవరం చెందిన వెత్సా సత్య కిషోర్, మెహెర్ లక్ష్మి దంపతులు కలిసి అన్నదాన పధకమునకు రూ.10,116 ఆన్ లైన్ ద్వారా పంపించారు. ఆన్లైన్ ద్వారా విరాళం పంపించిన భక్తులకు శ్రీ స్వామి వారి చిత్రపటం, అన్నదానం రశీదు, బాండ్ ఆన్లైన్ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఆలయంలో విరాళం ఇచ్చిన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసి సత్కరించటం జరిగిందని ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

## విద్యార్థినికి న్యాయం చేయాలని

# అడగడం నేరమా

### : పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

**ధర్మవరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** పట్టణం లో బి ఎస్ ఆర్ పాఠశాలలో ఈనెల నాలుగవ తారీకు నాడు ఆ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మగ బిడ్డకు



జన్మనిచ్చిన విషయం ఇదివరకు తెలిసినది దీని పై పి ఎస్ యు విద్యార్థి సంఘంగా సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు మిగిలిన ఉపాధ్యాయుల పై ఎంక్వైరీ వేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని నిన్నటి రోజున పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈ పాఠశాలలో రాత్రి 7:30 సమయంలో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని గతంలో అనేక సంఘటనలు జరిగినాయి దీనిపైన కూడా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అదేవిధంగా ఆ విద్యార్థిని మరియు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కూడా కోరడం జరిగింది కానీ వీటన్నిటి పైన స్పందించకుండా కేవలం ప్రధానోపాధ్యాయుడు మరియు వారి సిబ్బంది ఈ విషయంలో ఎలాగైనా తప్పించుకోవాలి అనే ఉద్దేశంతో పాఠశాలలో లోని విద్యార్థుల తల్లిదండ్రులను రప్పించుకొని వారితో మాట్లాడి ఈ విధంగా చేయండి అని చెప్పి వాళ్లతో విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి ఇబ్బంది పెట్టించే పరిస్థితి ఉంది కానీ మేము ఎన్ని కేసులు పెట్టినా ఎంత ఇబ్బంది పెట్టినా కూడా విద్యార్థికి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఇంకా భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ విధంగా చేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయుడు పై వెంటనే విద్యాశాఖ అధికారులు చర్య తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా సమావేశంలో తెలియపరచడం జరిగింది.

# రాజకీయ పార్టీలతో మాకు పనిలేదు మా జీవనాన్ని ప్రశ్నార్థకం చేయవద్దు

### సందిగ్ధంలో ఏపీఎండిసి నాన్ టీచింగ్ స్టాఫ్...ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ సబ్ స్టాప్ తొలగింపులకు నిరసనగా భిక్షాటన

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ స్కావెంజర్స్ హౌస్ కీపింగ్ సబ్ స్టాఫ్ పునరావాస కార్మికులను మూడు నెలల జీతాలు అడిగినందుకు కొత్తగా టెండర్ లేకుండా లోపాయి కార్ ఒప్పందంతో అక్రమ కాంట్రాక్టర్ ఉషోదయ పబ్లిక్ ఎద్యుకేషన్ కాంట్రాక్టర్ మహేష్ నాయుడు మాకు మీరు అవసరం లేదు ఉన్నవారితో చేయించుకుంటాం అని నోటీసు ఇవ్వకుండా తొలగించారు ఈ విషయం అధికార పార్టీ టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ రూపానంద రెడ్డి జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లగా వారు లెటర్ లో ఇచ్చి విధుల్లోకి తీసుకోమని చెప్పారు కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోతే నేనే ఇస్తానని రూపానంద్ రెడ్డి హామీ ఇచ్చారని సిపిఎం నాయకులు చంద్రశేఖర్ అన్నారు అయినా కాంట్రాక్టర్ గాని ఏపీఎండిసి యాజమాన్యం గాని ఆ లెటర్ ని ఏమాత్రం పట్టించుకోలేదని ఈ సందర్భంగా గుర్తుకొచ్చేస్తారు నేటికి నాలుగు నెలలు జీతాలు లేక పండగలకు పస్తులున్నారు జనవరి నుండి 25 రోజులు స్కూలుగేటు వద్ద





పడకాపులు కాసారని గత 13 రోజుల నుండి సిఐటియు ఆధ్వర్యంలో పాఠశాల ముందర రిలే నిరాహార దీక్షలు, చేస్తున్నారని తమ కుటుంబం పిల్లలు పస్తులు ఉండటంతో వినూతన పద్ధతిలో ఈరోజు మంగంపేటలో జోలి బట్టి భిక్షాటన నిర్వహించారు ఇప్పటికైనా ప్రభుత్వం మాకు రాజకీయ పార్టీలతో పనిలేదు మా జీవనాన్ని ప్రశ్నార్థకం చేయవద్దని సబ్ స్టాఫ్ వాపోయారు అధికారులు కానీ స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి నాకు పోగు పెంచలయ్య బాధితులు పి లత లక్ష్మీదేవి, శాంతమ్మ, రాణి గ్రేసమ్మ, చిట్టెమ్మ దేవి, ప్రసన్న, వరలక్ష్మమ్మ పాల్గొన్నారు.

## ప్రమాదాలకు గేట్లు ఎత్తిన

# నేషనల్ హైవే అధికారులు

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** పక్కోడి ప్రాణం పోతే మనకి ఏంటి మన ప్రాణం కాదు కదా ఉండేవాడు ఉంటాడు.పోయేవాడు పోతాడు. అనే నిర్లక్ష్య ధోరణితో



వ్యవహరిస్తున్నారు నేషనల్ హైవే సిబ్బంది. దీనికి ఒక చక్కటి ఉదాహరణ, నేషనల్ హైవే పై షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఫుడ్ ప్లాజా వద్ద చాలాసార్లు అక్కడ ఉన్నటువంటి డివైడర్ల కారణంగా ఎంతోమంది ప్రాణాలను కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు అధికారులకు తెలియనిది కాదు. వీటన్నింటినీ గ్రహించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ప్రమాదాలను నివారించాలనే దృఢ సంకల్పంతో వాహన చోదకులకు, ఫుడ్ ప్లాజా లో భోజనాలు చేయడానికి వచ్చిన ప్రయాణికులు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోకుండా శాసనసభ్యునిగా గెలిచిన కొద్ది రోజులకి ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా చొరవను చూపిస్తూ డివైడర్లను పూర్తిస్థాయిలో మూయించిన సంగతి తెలిసినదే. ప్రస్తుతానికి డివైడర్లు మూసివేశారు వాహన చోద కుల ప్రాణాలు భద్రంగా ఉన్నాయి అని ప్రజలు భావించే లోపులోనే. మామూళ్ల మత్తులో మునిగిన నేషనల్ హైవే సిబ్బందికి ముట్టిన ముడుపులతో ప్రమాదాలకు తమ వంతు కృషిగా తెరలేపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూ నెబోయిన శ్రీనివాసరావు లు మాట్లాడుతూ తెరిచిన డివైడర్లను తక్షణమే మూసివేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డివైడరును మూసే వరకు కూడా ఉధృత స్థాయిలో ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

**సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్**

**వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఏర్పడిన ప్రభుత్వం ఇది, అని ఇది ముమ్మాటికి ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు. వత్స వాయి మండలం %ఁ% గ్రామం లోని ముగుపర్తి కోటేశ్వరావు ఇంటి ఆవరణలో వత్సవాయి మండలంలోని అన్ని గ్రామాల ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ శనివారం నిర్వహించారు. ప్రజా దర్బార్ లో లింగాల గ్రామం వద్దగల మునేరు బ్రిడ్జి నూతనంగా నిర్మించాలని కోరారు. త్రాగునీటి సమస్య,పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటికలలో డెవలప్మెంట్ ను కోరారు.ఇంటి బిల్లులు పెండింగ్లో ఉన్నవి వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వా నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి అన్నారు. గ్రామాల్లో తాగునీరు పారిశుధ్యం విద్యుత్ వంటి కనీసం మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులపట్ల ప్రతీ ఒక్కరూ

# బాధ్యత కలిగి ఉండాలి

**బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర**

**దేవరపల్లి ఫిబ్రవరి08 సూర్య న్యూస్** మండలంలో కృష్ణంపాలెం అంబేద్కర్ వృద్ధాశ్రమంలో యర్నగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గుడివాడ




సురేంద్ర కుమార్ నాయుడు తన మాతృమూర్తి స్వర్గీయ సత్యవతి 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా వృద్దులకు స్వీట్లు పండ్లు దుప్పట్లు పంపిణీచేసి అల్పాహారం భోజనం అందించారు.అనారోగ్యపరిస్తితుల్లో ఉన్నప్పుడు తనతల్లికి సహకరించిన దమయంతి అనే మహిళకు 50వేల రూపాయల విలువైన తల్లి చెవిదుద్దులను 5వేల రూపాయలను చేయూత అందించిన మరో ఇద్దరు భాస్కరరావు షేక్అమీనాలకు 10వేలరూపాయలను సురేంద్ర అందించారుకార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గుదే శ్యామలాదేవి సాయి సామాజిక కార్యకర్త ధూళిపూడి రవీంద్ర బ్యాంక్ అధికారులు ఆర్ రామన్ కే ప్రవీణ్ కుమార్, సిబ్బంది పోసిబాబు గంగాధర్, ఆచారి, సత్తి, పండు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ట్రాఫిక్ నియంత్రణ కు

# శాశ్వత బారికేట్లు ఏర్పాటు

**సీఐ.ప్రసాదరావు**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం కలుగకుండా





ఉండేందుకు, రద్దీని క్రమ బద్ధరించేందుకు దేవస్థానము ఈవో శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు శాశ్వత సిమెంట్ బారికేట్లను ఏర్పాటు చేశారు. ముఖద్వారము, హటకే శ్వరం, సాక్షి గణపతి, దాసరి అన్నదాన సత్రము, ఆర్టీసీ బస్టాండు, హెలిపాడ్ మరియు ఔటర్ రింగ్ రోడ్లపై 2000 శాశ్వత సిమెంట్ బారికేట్లు ఏర్పాటు చేయడమైనది. ఈ ఏర్పాట్లలో శ్రీశైలం పోలీస్ వన్ టౌన్ సిఐ ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నరసింహారెడ్డి, డిఇ చంద్రశేఖర శాస్త్రి, ఏఈ భువన కుమార్, జగదీష్, మల్లికార్జున పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# కూటమి ప్రభుత్వం లోఒక్క ఉద్యోగం ఇవ్వలేదు

**డీఎస్సీ ఫైల్పై తొలి సంతకంకె పరిమితం**

**జగన్ హయాంలో 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలు భర్తీ ...16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి నెలలు నెలలు కావాలా..?**

**జాబ్ కేలండర్ ప్రకటించకపోతే ఉద్యమాలు చేస్తాం...వైసీపీ ఐటీ విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద నిర్వహించిన సమావేశంలో ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటినా ఇంతవరకు ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు పొట్టకొడుతోంది అని అన్నారు.తొలి సంతకం చేసి 7 నెలల 20 రోజులు కావస్తున్న 2024 జూన్ 13వ తేదీన చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్పై పెట్టారని గుర్తు చేశారు. నారా లోకేష్ కూడా 2024 జూన్ 25వ తేదీన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక తొలి సంతకం చేసింది కూడా డీఎస్సీ ఫైల్ మీదేనని చెప్పారు. తండ్రీకొడుకులిద్దరూ డీఎస్సీ ఫైల్పై సంతకాలు చేసి ఈ రోజుకు సరిగ్గా.. 7 నెలల 20 రోజులన్నారు. ఇన్ని రోజులు గడిచినా మీరు పెట్టిన తొలి సంతకమే అమల్లోకి రాకుంటే ఎలాగని ప్రశ్నించారు. కేవలం 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఇంకా నెలలు నెలలు తీసుకుంటుందన్నారు. లిఒక్క నోటిఫికేషన్తో 1.25 లక్షల శాశ్వత ఉద్యోగాలులి రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని.. ఆ ఐదేళ్లలో చంద్రబాబు భర్తీ



చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108 మాత్రమేనని తెలిపారు. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 3 లక్షల 97 వేల 128 మంది అని తెలిపారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి 2019 మే 30వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సరిగ్గా అదే ఏడాది అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజు నాటికి.. అంటే సీఎంగా బాధ్యతలు తీసుకున్న నాలుగంటే నాలుగు నెలలకు ఏకంగా 1 లక్షా 25 వేల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను భర్తీ చేశామన్నారు. దేశ చరిత్రలో ఒకే నోటిఫికేషన్తో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వైఎస్ జగన్ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఏకంగా 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగాలు 44 వేలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు 3 లక్షల 73 వేలు భర్తీ చేశామన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 3 లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులు ఉంటే.. 2024లో వైఎస్ జగన్ దిగిపోయే సమయానికి 6 లక్షల 48 వేల మంది ఉద్యోగులు ఉన్నారంటే ఎవరి హయాంలో ఉద్యోగాలు ఎక్కువ వచ్చినట్టు? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వరధరాజులు, బ్రహ్మారెడ్డి, సుబ్బు ,ఆచారి ,జ్ఞానేశ్వర్ రెడ్డి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

**పామిడి ఫిబ్రవరి08 సూర్య న్యూస్** మండలంలో కొన్ని గ్రామాలలో పెట్రోల్ డీజిల్ తీసుకొచ్చి మాత్రం అనుమతులు లేకుండా తక్కువ రేటుకు అమ్ముతున్నందున పెట్రోల్ బంకులు యాజమాన్యం వారు తీవ్ర నష్టపోతున్నామని పామిడి తాసిల్దార్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ లక్షలు లక్షల



లక్షలు కట్టి పరిమిషన్ తీసుకున్నా కూడా మాకు తెలియకుండా డీజిల్ పెట్రోల్ అమ్ముతున్నందున మీ మిత్రుడు నష్టపోతున్నామని మీరు ఎలాగైనా మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,రవి, శ్రీరాములు పెట్రోల్ బంక్ యాజమాన్యం సభ్యులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాల

# పోస్టర్ల ఆవిష్కరణ

**గోరంట్ల ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల పోస్టర్లను శనివారం గిరిజన నాయకులు ఆవిష్కరించారు. ఈ జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం



చేయాలని అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, గోరంట్ల జెడ్పిటిసి పాలె జయరాం నాయక్, జి.వి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ పిలుపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 13 14 15 తేదీలలో గుత్తి సమీపంలో గల సేవాఘడ్ నందు జయంతి ఉత్సవాలు జరుగునున్నయని దేశం లోని నలుమూలల నుండి ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరవుతారని అలాగే ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమం ఏర్పాటునకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనుందని జిల్లాకు చెందిన కలెక్టర్ , ఎస్పీ,ఎంపీ, ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొంటారు కావున జిల్లాలో ని గిరిజనులందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణా నాయక్, జి వి ఎస్ ఎస్ నాయకులు దశరథ్ నాయక్, ధనుంజయ నాయక్, రాజు నాయక్, మంజు నాయక్ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో రుణం పొందేందుకు

# ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

**: మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**

**ధర్మవరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ధర్మవరం వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ విజయవాడ వారి ఆదేశాల మేరకు పట్టణములోని మేదర కుమ్మరి శాలివాహన కులాల వారికి గ్రూపులుగా మూడు నుండి ఐదు మందితో వెబ్సైట్ ద్వారా రుణము కొరకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న దరఖాస్తుదారులు రుణము పొందేందుకు అవకాశం ఉందని నుండి 60 సంవత్సరాల వయసు మధ్య ఉండాలని, దరఖాస్తులు



ఆన్లైన్ లోనే చేసుకోవాలని, దరఖాస్తు చేసిన తర్వాత కులము సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు పాస్ పుస్తకము, సెల్ నెంబర్ జత చేసి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఢిల్లీలో

# భారతీయ జనతా పార్టీ ఘన విజయం పట్ల హర్షం

**: ఎన్డీఏ కార్యాలయ**

**ధర్మవరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** పట్టణం పీఆర్టీ సర్కిల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సంతోషం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం



సాధించడంతో, స్థానిక బీజేపీ నేతలు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ విజయం సాధించింది అని,ఇది ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైంది అని తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, నేడు ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేశాం అని తెలిపారు. కాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీ యొక్క మహా నగరానికి ఈరోజు కాలుష్యం నుండి విముక్తి కలిగేలాగా ఢిల్లీ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ విజయం, ప్రతి ఒక్క భారతీయుడికీ గర్వించదగిన విషయంగా నిలిచింది అని తెలిపారు.ఈ విజయం భారతదేశంలో రాజకీయ దృక్పథాన్ని మరింత పటిష్టం చేసి, దేశ ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబులేసు, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్...

# టోర్నమెంట్ పోటీలు : యువర్స్ ఫౌండేషన్

**ధర్మవరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** పట్టణములోని కొత్తపేట, రామ్ నగర్ లో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంటులు ప్రారంభం కావడం జరిగిందని యువర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి వెంకటాద్రి మోహన్, పీఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెస్ పోటీలు రెండు రోజులు పాటు (ఈనెల 7 అండ్ 8 వ తేదీలు) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ జిల్లాల నుండి ఈ పోటీలకు రావడం జరిగిందని మొత్తం 250 మంది చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొత్తం 60 వేల రూపాయల ప్రైజ్ నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. రెండవ రోజున విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫులు, మెడల్స్, షీల్డ్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన క్రీడాకారులందరికి కూడా రెండు రోజులపాటు వసతి, భోజనం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్టేట్ చెస్




అసోసియేషన్ కార్యదర్శి సుమన్, ఏపీ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, టోర్నమెంట్ హానేబుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సుబ్బారావు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరి ఇరువురి ద్వారా చెస్ పోటీలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం చెస్ పోటీల వల్ల కలుగు ఉపయోగాలను కూడా క్రీడాకారులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, హైయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలు ఆడటంలో క్రీడాకారులు హోరాహోరీగా తమ సత్తాను చాటారని తెలిపారు. మొదటిరోజు ఏడు రౌండ్లు, రెండవ రోజు రెండు రౌండ్లతో ఈ చెస్ పోటీలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రె రమేష్ బాబు. వై కే. శ్రీనివాసులు. పోలా ప్రభాకర్.కోటేశ్వరరావు సుంకు సుకుమార్. బండ్లపల్లి రంగనాథ్.చాంద్ బాషా. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ప్రాజెక్ట్ వర్క్ గురించి

# విద్యార్థులకు అవగాహన

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్సై ఆధ్వర్యంలో చైతన్య స్కూల్ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రాజెక్టు వర్క్ కోసం పోలీసుల విధుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు ఉపయోగించే ఆయుధాలను, కేసులు, ఎఫ్ ఐ ఆర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై , పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాదం లక్ష్మీ నరసయ్య మృతి

# తీరని లోటు.. ప్రముఖులు

**మహానంది ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్** మాదం లక్ష్మీనరసయ్య (85) మృతి సమాజానికి తీరని లోటు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో సుదర్శన ప్రింటింగ్ ప్రెస్ యజమాని, అనారోగ్యంతో శుక్రవారం ఆయన తుది శ్వాస విడిచారు. శనివారం నంద్యాలలో ఆయనకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అశ్రు నయనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరధరామిరెడ్డితోపాటు నంద్యాల, కర్నూలు, కడప,ప్రకాశం జిల్లాల నుంచి పలువురు ఆయన అభిమానులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. లక్ష్మీ నరసయ్య ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన వారు. 1980-88 వరకు ఆళ్లగడ్డ క్రియాశీల రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే చాగలిమర్రి సింగిల్ విండో చైర్మన్ గా, పది సంవత్సరాలపాటు రైతులకు సేవలు అందిస్తూ, రైతు పురోగతికి చక్కటి సహకారం అందించారు. అనంతరం1988లో నంద్యాల పట్టణానికి భార్య కృష్ణ వేణమ్మతో కలిసి, సుదర్శన ప్రింటింగ్ ప్రెస్ పేరుతో తన జీవనాన్ని ప్రారంభించారు. ఈయనకు ఒక కుమారుడు సాయి, ఇద్దరు కూతుర్లు సంతానం ఉన్నారు. అవధూత కాశిరెడ్డి నాయన పై, అనంతమైన భక్తి ప్రపత్తులతో పలు గ్రామాల్లో కాశిరెడ్డి నాయన, అన్న సత్రాల ఏర్పాటుకు కృషి చేశారు. అదేవిధంగా ఎక్కడైతే పాడుపడిన దేవాలయాలు ఉంటాయో, వాటిని పలువురు దాతలతో కలిసి బాగు చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.. ఇదే క్రమంలోనే మహానంది మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల్లోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో విగ్రహ ప్రతిష్టలు, అబ్బీపురంలోని కోదండ రామాలయం పురోగతికి పాటుపడ్డారు. మహానంది దేవస్థానానికి అవసరమైన పుస్తకాలను, మహానందీశ్వరునిపై సేవా భక్తితో అతి తక్కువ ధరలతో సేవా పత్రాలు, పుస్తకాలు ముద్రించి అందజేయడంలో, తన భక్తిని చాటుకున్నారు. నంద్యాల పట్టణంలోని, బలిజ సంఘాల కళ్యాణ మండపం నిర్మాణానికి తమ వంతు శక్తివంచన లేకుండా, అవిశ్రాంత సేవలను అందించారు. నిరుపేదలపట్ల తన సానుభూతిని చూపడమే కాక వారి జీవనానికి ఒక మార్గాలను చూపడంలో కృతకృత్యులయ్యారు. అన్నిటికీ మించి ఆయనలోని శాంతం, మర్యాద, మంచితనం, చిన్నా పెద్ద, అధికార, అనధికార, ప్రజా ప్రతినిధులు అనే తారతమ్యం లేకుండా అందరినీ సమానంగా గౌరవించే మనస్తత్వం కలిగిన మహోన్నతమైన మనిషిగా పలువురు అభివర్ణించారు. లక్ష్మి నరసయ్య మృతికి పలు గ్రామాలు, ప్రాంతాలకు చెందిన అభిమానులు సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.



## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన

# అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

**భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** గాలాయగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాల 5వ రోజు భీష్మ ఏకాదశి సందర్భంగా, అమ్మవారు ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. 5వ రోజు సందర్భంగా, ఈ రోజు రాత్రి 9 గంటలకు అపూర్వమైన నాలుగు నాటకములలోని అద్భుత ఘట్టాలు 1. మయసభ 2. రామాంజనేయ యుద్ధం (వార్ సీను )3. బాలనాగమ్మ(ఫకీరు సంగు లవ్ సీన్)4. గయోపాఖ్యానం (వార్ సీన్) లు, పౌరాణిక ఇతిహాస ఘట్టాలు భక్తులను ప్రేక్షకులను ఆకర్షించాయి. ఈ నాలుగు సన్నివేశాలను ప్రదర్శించిన కళాకారులను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. హైందవ సాంప్రదాయ ఇతిహాస ఘట్టాలైన ఈ నాలుగు నాటకాల సీనులను తిలకించడానికి గాలాయగూడెం పరిసర ప్రాంత గ్రామస్తులంతా కుటుంబ సమేతంగా విచ్చేసి తిలకించారు. ఆలయ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులందరూ స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలను పొందారు. తిరునాళ్ల మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు తమకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రొద్దుటూరు నుంచి తిరుమలకు

# 500 మందితో పాదయాత్ర

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తులు నాలుగవసారి పాదయాత్రగా వెళ్లారు, ప్రొద్దుటూరు నుంచి దాదాపు 500 మంది భక్తులు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టీటీడీ కళ్యాణ మండపం నుంచి తిరుమలకు శనివారం పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర వల్ల ప్రొద్దుటూరు ప్రజలకు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, స్థానిక నేతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అరాచక పాలన అంతం - అభివృద్ధి ప్రారంభం

## పాటూరులో 65 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఎంపి వేమిరెడ్డి చొరవతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో మిని చేనేత క్లస్టర్ సాధించాం

## ప్రజాధనం దుర్వినియోగాన్ని సహించను...చికెన్ వేస్ట్ లారీ కనపడితే సీజ్ చేయండి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.







**నెల్లూరు /కోవూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్టం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పాటూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి కూటమి నాయకుల ఘన స్వాగతం పలికారు. ముందుగా యామాలమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసిన అనంతరం ఆమె 8 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్ల ప్రారంభోత్సవ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 23 లక్షల, 94 వేలు వెచ్చించి నిర్మించిన రైతు సేవా కేంద్రం, 20 లక్షల 50 వేలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ల ప్రారంభోత్సవాలతో పాటు 12 లక్షలతో మరో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాకను పురస్కరించుకొని పాటూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయోత్సవ సభను తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో చేపల మేతగా వినియోగించేందుకు చికెన్ వేస్ట్ తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు మరి విన్నపించారు. ముఖ్యమంత్రి పరిపాలనా దక్షత కారణంగా అప్పుల ఊబిలో వున్న ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని చంద్రబాబు నాయుడు ని ప్రశంసించారు. స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో వుండి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో మిని చేనేత క్లస్టర్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు, గుమ్మళ్ళదిబ్బ పాటూరు గ్రామాలలోని నేతన్నలకు చేనేత మిని క్లస్టర్ ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, తహసీల్దారు నిర్మలానంద బాబా, కోవూరు ఎంపిపి తుమ్మల పార్వతి, ఎంపిటిసి నాగరాజు, నీటి సంఘం అధ్యక్షులు ఆదాల శివారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, స్మాజీ ఎంపిపి యాకసిరి వెంకటరమణమ్మ, వేగూరు, సర్పంచ్ అమరావతి,మైనారిటి నాయకులు జమీర్, జహంగీర్, టిడిపి సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, గాదిరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సంబరాలు


**పామిడి ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్** కేంద్ర రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ విజయకేతనం ఎగిరి దాదాపు గతంలో ఎవరు చేయలేని పని చేసి చూపిస్తాడని ఉద్దేశంతోనే ఢిల్లీలో పెత్తనం కట్టారు అందులో పామిడి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర విగ్రహానికి పూలమాలను వేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం ఏ రాష్ట్రానికి అయినా అభివృద్ధి చేసి చూపిస్తాననే ఘనుడు నరేంద్ర మోడీ గతంలో ఉన్న ప్రభుత్వాలు అభివృద్ధి చెయ్యకుండా లేనిపోని అవినీతి చేసుకొని ఢిల్లీ రాష్ట్రంలో కూడా బిజెపి అఖండ మెజార్టీతో చాలా సంతోషంగా ఉందని తెలియజేసే ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజి నాయక్ ఆసుపత్రి కమిటీ మెంబర్ లక్ష్మీదేవి, రైజింగ్ రాజశేఖర్, కుమార్ బిజెపి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# హస్తినలో రెపరెపలాడిన కాషాయ జెండా

**సంబరాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 08సూర్య న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం మీద నమ్మకంతో, అభివృద్ధిని ఆశిస్తూ, స్కాముల నుండి విముక్తి కోరుతూ ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటేసి అద్భుతమైన విజయాన్ని అందించడం శుభపరిణామం. తమ తలరాతలు మార్చేలా స్పష్టమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు అభినందనలు. చారిత్రక గెలుపుకై కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఢిల్లీలో బీజేపీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని రాజముండ్రి బీజేపి రాష్ట్ర సీనియర్ నాయకులు బీజేపి రాజముండ్రి బిజెపి కార్యాలయం వద్ద రాజమండ్రి అసెంబ్లీ కన్వీనర్ యనమోలు రంగబాబు ఆధ్వర్యములో మరియు బీజేపి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు ని పంచుతూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుగారు మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. పూర్వాధ్యక్షులు బొమ్మలు దత్తు , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే హారిక, బూర రామచంద్ర , రంగుల గోపి , కూర గంటి సతీష్ ,ఆకుల శ్రీధర్, రజిని , వీర వీరాంజనేయులు , యానాపు యేసు, శ్రీను ,ఎన్ సత్యనారాయణ, అధికారుల లక్ష్మి ,తంగెళ్ల శ్రీనివాస్, తంగెళ్ల పద్మావతి డాక్టర్ పద్మశ్రీ ,గీత , రవి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





# త్యాగశీలి మాతా రమాబాయ్

**దేవరపల్లి పీబ్రవరి 8సూర్య న్యూస్:** మాతా రామాబాయి 127వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద యూత్, మరియు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ్చారు ఈ కార్యక్రమానికి టేకుముడి భీమరాజు అధ్యక్షతన ముందుగా కేక్ కటింగ్ యూత్ పెద్దలు కట్ చేశారు. ఈ సందర్భంగా అంబ ేద్కర్ వాది కుండా వినాయక విజయ్,దళిత నాయకులు టేకుముడి సోమరాజు లు మాట్లాడుతూ రమాబాయి కి 9ఎటనే అంబేద్కర్ తో వివాహం జరిగిందని అప్పటికి puc చదివిన అంబేద్కర్ డిగ్రీ చదువులకోసం ఎటువంటి ఆటంకం కలిగించలేదు, తన ముగ్గురు పిల్లలు వరుసగా ఇమ్యూనిటి తో బాధపడి చనిపోయిన అంబేద్కర్ ను పై చదువులు చదవడానికి సహకరించిన గొప్ప సుగుణశీలి అని అన్నారు. ఇటువంటి త్యాగం ఎవరూ చేయలేరని అన్నారు. రమా బాయి జీవితం అంతా అంబేద్కర్ చదువుకి త్యాగం చేసారని, అందుకే ఇంతటి మహాశిల్పి ప్రపంచ మేధావి ని యావత్ భారతదేశానికి అందించారని అన్నారు. ఏమేమిచ్చిన మీ ఋణం తీర్చుకోలేమని మాత రామాబాయ్ ని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మార్పు సంపత్ రావు,గోసాల ధనర్జున్, గోతం శ్రీను, కోమారాపు రాంబాబు, కర్రి కొండయ్య,చరణ్ పాల్గొన్నారు. మాతా రామాబాయి 127వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద రాత్రి ఘనంగా యూత్, మరియు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించ్చారు. ఈ కార్యక్రమానికి టేకుముడి భీమరాజు అధ్యక్షతన ముందుగా కేక్ కటింగ్ యూత్ పెద్దలు కట్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాది కుండా వినాయక విజయ్,దళిత నాయకులు టేకుముడి సోమరాజు లు మాట్లాడుతూ రమాబాయి కి 9ఎటనే అంబేద్కర్ తో వివాహం జరిగిందని అప్పటికి %జూబఖ% చదివిన అంబేద్కర్ డిగ్రీ చదువులకోసం ఎటువంటి ఆటంకం కలిగించలేదు, తన ముగ్గురు పిల్లలు వరుసగా ఇమ్యూనిటి తో బాధపడి చనిపోయిన అంబేద్కర్ ను పై చదువులు చదవడానికి సహకరించిన గొప్ప సుగుణశీలి అని అన్నారు. ఇటువంటి త్యాగం ఎవరూ చేయలేరని అన్నారు. రమా బాయి జీవితం అంతా అంబేద్కర్ చదువుకి త్యాగం చేసారని, అందుకే ఇంతటి మహాశిల్పి ప్రపంచ మేధావి ని యావత్ భారతదేశానికి అందించారని అన్నారు. ఏమేమిచ్చిన మీ ఋణం తీర్చుకోలేమని మాత రామాబాయ్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్పు సంపత్ రావు,గోసాల ధనర్జున్, గోతం శ్రీను, కోమారాపు రాంబాబు, కర్రి కొండయ్య,చరణ్ పాల్గొన్నారు.



## ఫిట్స్ వచ్చి మంటల్లో పడి వ్యక్తి కి ఒళ్ళంతా కాలిపోయింది

**గోపాలపురం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు మంటల్లో కొమ్మిరెడ్డి అరవాల రాజు కాలిన సంఘటన. మండలంలోని దొండపూడి గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి అరవాలరాజు వయసు 48 శుక్రవారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటలకు చలివేస్తుందని మంట వేసుకుంటే ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు మంటలో పడిపోయి కాలిపోవడం జరిగింది. అరవాల రాజుకు భార్య పిల్లలు లేకపోవడంతో తల్లి వద్ద ఉంటున్నారు. మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్లో 21 రోజు అబ్జర్వేషన్ లో పెట్టాలని డాక్టర్లు సూచించినట్లు అతని సమీప బంధువులు తెలిపారు.



# కలెక్టరేట్ సమావేశంలో ఇద్దరు గ్రామ సర్వేయర్ల

## 12 మంది డిప్యూటీ తాహసిల్దార్లు ...మండల సర్వేయర్ల కు షో కాజ్ నోటీసు జారీ

## విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలి ...రాజమండ్రి కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 08సూర్య న్యూస్:** క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియను నిర్దుష్టమైన మార్గదర్శకాలను అనుసరించి నిర్ణీత సమయంలో పూర్తి చెయ్యాల్సి ఉంటుందని, అందులో భాగంగా నిర్లక్ష్యం వహించిన అధికారులకు సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఇద్దరు గ్రామ సర్వేయర్లు కి షో కాజ్ నోటీసు జారీ నిబంధనలు అనుసరించి సచివాలయం సర్వీసెస్ స్టేటస్ రిపోర్ట్‌ను ధృవీకరించిన తర్వాత, నిర్దిష్ట గ్రామ సర్వేయర్లు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం లేదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడం జరిగిందన్నారు. అధికారిక విధులను నిర్వర్తించడంలో మీ నిర్లక్ష్యం మరియు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడంలో వైఫల్యం వలన జిల్లా పరిపాలనకు ఇబ్బందికరమైన పరిస్థితికి దారితీసిందన్నారు. వీటిపై వివరణ ఇవ్వాలని రాజానగరం మండలం యర్రంపాలెం గ్రామ సర్వేయర్ వి. రమేష్ కుమార్ లాగిన్‌లో ఐదు పౌర సేవలు, కానవరం గ్రామ సర్వేయర్ వై. గంగరాజు, లాగిన్‌లో నాలుగు పెండింగ్‌లో ఉండడం వల్ల జిల్లా మొత్తం పురోగతిపై ప్రభావం చూపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్‌కి లోబడి వివరణను సమర్పించ వలసిందిగా ఆదేశించడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ లుబీమండల సర్వేయర్లు కు షో కాజ్ నోటీస్ పెరవలి , గోపాలపురం, రాజమహేంద్రవరం రూరల్ , చాగల్లు , గోకవరం, కడియం, దేవరపల్లి, నల్లజర్ల, బిక్కవోలు, కోరుకొండ, సీతానగరం, రాజానగరం , లకి చెందిన 12 మంది మండల సర్వేయర్ లు , డిప్యూటీ తహసీల్దార్ లు బాధ్యతాయుతమైన అధికారులుగా, మీ విధులు బాధ్యతలు నిర్వహించడం లో విఫలమై నా మీరు మీ చట్టబద్ధతను అమలు చేయడంలో విఫలమయ్యారు మరియు రీసర్వే సమస్యల పరిష్కారానికి సంబంధించి జిల్లా కలెక్టర్ , ఉన్నతాధికారుల సూచనలను పాటించక పోవడం, విధులకు సమర్థవంతంగా నిర్వహించక పోవడం మీ నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యాన్ని చూపుతోందని కలెక్టు పేర్కొనడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ని విధివిధానాల ఉల్లంఘన మరియు ఉన్నత అధికారుల ఆదేశాలను పాటించనందుకు మీపై క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోకూడదో వివరిస్తూ, వ్రాతపూర్వక వివరణను సమర్పించవలసిందిగా షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.



సూర్య

ఆదివారం 09 ఫిబ్రవరి, 2025

## పులుల సంచారంతో హడలెత్తుతున్న ప్రజలు

**పులివెందుల ప్రాంతంలో వరుస ఘటనలు**

**తోటల వద్దకు వెళ్లాలంటేనే జంకుతున్న రైతులు**

**పులివెందుల ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలో రైతులను, ప్రజలను హడలెత్తిస్తున్న పులుల సంచారం వరుస సంఘటనలతో కంటిమీద కునుకు



లేకుండా బ్రతుకుతున్నామంటున్న రైతులు. పులివెందుల మండలం నల్లపు రెడ్డి గ్రామ సమీపంలోని నాగమ్మ కుంటలో శనివారం ఉదయం పులి సంచరించినట్లు రైతు విష్ణు ఆరోపించారు. విష్ణు తన పొలంలో అరటి సాగు నిమిత్తం తోట వద్దకు వెళుతుండగా అటువైపు పులివెళ్ళినట్లు గుర్తించానని పులివెళ్ళిన తర్వాత పులి అడుగులు ఫోటో తీసినట్లు తెలిపాడు. ఇకపోతే లింగాల మండలం కామసముద్రం గ్రామంలో మిద్దె ఆదినారాయణ అనే రైతు శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పొలం వద్ద ఒక పెద్ద పులి, మూడు చిన్న పులులు సంచరిస్తున్నట్లు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారులకు స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు లింగాల తాహసిల్దార్ ఈశ్వరయ్య తెలిపారు. చుట్టుపక్కల రైతులను ఆ పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని గ్రామ రెవెన్యూ సహాయకుల ద్వారా సమాచారం తెలిపామని అన్నారు. ఏది ఏమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

## న్యాయం చేయండి

**ఆలూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** ఆలూరు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో 8 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తనకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని కోరుతూ



అధికార్లు అన్యాయం చేశారని కోరుతూ శనివారం ఆలూరు టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ను మాజీ చౌకీ దారు బూర్ల సుశీల కలసి విన్నవించింది..తనకు భర్త కూడా లేదని ఇద్దరు కూతుళ్లు ఉన్నారని ఇప్పుడు ఉన్న డైలీ వేజెస్ ఉద్యోగం కూడా తొలగించడం తో తాను ఉపాధి కోల్పోయామని ఆవేధన వ్యక్తం చేసింది..రాజీనామ చేసి మరల ఉద్యోగం కావాలని అధికార్లపై తప్పుడు ప్రచారం చేసిన లక్ష్మి దేవి కి అదికార్లు తిరిగి డైలీ వేజెస్ ద్వారా విద్దులోకి తీసుకున్నారన్నారు.. తన సేవలను పరిగణనలోకి తీసుకుని చౌకీదార్ గా ఉద్యోగం కల్పించాలని కోరారు..జిల్లా కలెక్టర్, డి ఈఓ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని వీరభద్ర గౌడ్ ఆమె కు హామీ ఇచ్చారు.

### రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా

## రాష్ట్ర కన్వీనర్‌గా జర్నలిస్టు యాగంటి

**డోన్ ఫిబ్రవరి08 సూర్య న్యూస్** రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా జర్నలిస్టు యాగంటిని, ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ పోతుల




నాగరాజు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు నియమిత పత్రాన్ని జర్నలిస్టు యాగంటికి అందజేయడం జరిగింది. అనంతరం డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.అయితే ఆయా పార్టీలకు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలకు సోషల్ మీడియాను వేదికగా వాడుకుంటున్నారన్నారు.అయితే రాజకీయ నాయకులు ఒకరినొకరు దూషించుకోవడమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదన్నారు.. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ఆర్ పి ఎస్ బుద్ధి చెప్పే విధంగా పోరాటం చేస్తుందని, రాజ్యాంగ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఆర్ పి ఎస్ సోషల్ మీడియా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### ప్రజా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :**




మండలం వాడపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. అనంతరం స్వీకరించిన వినతులకు పరిష్కార మార్గం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,చీకట్ల అబ్బు,బూసి భాస్కరరావు, బండారు వీరబాబు, గనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో

## వికసించిన కమలం

**హర్షం వ్యక్తం చేసిన బిజెపి మండల కన్వీనర్ ముక్కా రూపేష్ రెడ్డి**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ ముక్కా రూపేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ యావత్ దేశ ప్రగతి



సాధించే దిశగా బిజెపి పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు పటిష్టమైన ఆర్మీ కలిగి ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు కొత్త పుంతలు తొక్కుతుందన్నారు దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే యువత భవితకు ఉద్యోగ భరోసా కావాలంటే ప్రతి రాష్ట్రంలో కమలం వికసించాలన్నారు దాని నరేంద్ర మోడీ పాలన మెచ్చి ఢిల్లీ ప్రజలు 27 సంవత్సరాల తర్వాత కమలాని సింప చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు ప్రధాన నరేంద్ర మోడీ సుపరిపాలన దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విస్తరించాలని హర్షం వ్యక్తం చేశారు.

### కూటమి ప్రభుత్వ విద్యా విధానాలపై....

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్

**నెల్లూరు ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ కార్యాలయంలో సిటీ ఇంచార్జ్ %ಡ% ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.గత అయిదు సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలకు ప్రవేశపెట్టి.. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికారు అన్న విషయం ప్రజలందరికీ తెలిసని దీన్ని ప్రజలు ఎవరు కాదనలేరన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు.ఈరోజు కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అన్నింటిని రద్దు చేసుకుంటూ పోతూ విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులను కూడా ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు.గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 117 జీవో తీసుకువస్తే దానిపై టిడిపి నేతలు లేనిపోని అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చి ఈరోజు రద్దు చేస్తున్నట్లు నటించి మోడల్ స్కూల్ కాన్సెప్ట్ ను చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని అన్నారు.117 జీ ఓ ను రద్దు చేసిన వారు.. పాత విధానంలో.. పాఠశాలలను కొనసాగించకుండా.. ఇలా మోడల్ స్కూల్ కాన్సెప్ట్ తీసుకొచ్చి ఉపాధ్యాయులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.117 జీవో ద్వారా కేవలం 4 వేల ప్రైమరీ స్కూల్స్ మాత్రమే.. హై స్కూల్స్ లో విలీనం అవుతుంటే.. ఈరోజు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మోడల్ స్కూల్స్ కాన్సెప్ట్ విధానం ద్వారా.. ఈరోజు 22 వేల ప్రైమరీ స్కూల్స్.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విలీనం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది సరికాదని దీన్ని ప్రజలు ఎవ్వరు అంగీకరించరన్న విషయం కూటమి



ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు .ఈ తరహా విధానం అటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు ఇటు విద్యార్థుల చదువులకు ఉన్న అవకాశాలను కూడాతగ్గించడమేనన్నారు. అసలు ఈ రాష్ట్రంలో పూర్తిగా యూపీ స్కూల్స్ ని మూసివేయాలనే విధంగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం వ్యవహరి స్తుందన్నారు.యూపీ స్కూల్స్ లో 6, 7 తరగతులు చదువుతున్న పిల్లలు.. 30 మంది కంటే తక్కువగా ఉంటే.. ఆ స్కూల్స్ కు యూపీ స్కూల్స్ హోదా తీసివేసి .. వాటిని ప్రైమరీ స్కూల్స్ గా మార్చేస్తామని ప్రభుత్వం చెబుతుందని ఇంతకంటే దుర్మార్గం ఇంకోటి ఉంటుందా అని చెప్పారు. దీంతో పేద విద్యార్థులు సుదూర ప్రాంతాల్లో ఉన్న హై స్కూల్ కి వెళ్లే పరిస్థితి ఉండదని.. దీంతో వారు చదువుకు దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం పూర్తిగా హై స్కూల్ ప్లస్ విధానాన్ని రద్దుచేసి.. విద్యార్థులను ఇంటర్ చదువులను దూరం చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఆ పాఠశాలలోనే ఇంటర్ చదువుకునే విధంగా..290 హై స్కూల్ ప్లస్ పాఠశాలలను తీసుకువచ్చి ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు పీజీటీలుగా ప్రమోషన్లు కల్పించి మరో 210 హై స్కూల్ ప్లస్ లను తీసుకువస్తూ మెరుగైన విద్యా విధానానికి నాంది పలికారని తెలిపారు.ఈ హై స్కూల్ ప్లస్ పాఠశాలలకు..కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను కేటాయించకుండా..అక్కడ క్వాలిటీ విద్య లేదనే.. భావనతో.. పూర్తిగా 500 ల హైస్కూల్ ప్లస్ పాఠశాలను లను రద్దు చేసిందంటే విద్యా వ్యవస్థను ఏ విధంగా భ్రష్టు పట్టిస్తుందో ఇట్టే అర్థం అవుతుందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఈఓ-2, విధానాన్ని రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 70 శాతం మంది కాంటాక్ట్ లెక్చరర్లు ఉంటే అందర్నీ పర్మినెంట్ చేసే ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి జీవో తీసుకొస్తే ఈరోజు ఆ జీవో కూడా రద్దు చేసి వారందరూ అదే వ్యవస్థలో కొనసాగే పరిస్థితి తీసుకొచ్చి.. వారి ఆశలను ఒమ్ము చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు విధానం ద్వారా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చి.. ఆర్ ఓ మంచినీటి సిస్టం, పరిశుభ్రమైన వాష్ రూమ్స్, ఇ ఫ్ పి ప్యానల్ బోర్డ్స్, బైజూస్ టాబులను, ఇంగ్లీష్ మీడియం విద్య, టోఫెల్ ఐబి సిలబస్ సీబీఎస్సీ.. తీసుకొస్తే.. వాటన్నింటిని రద్దుచేసి ఈరోజు విద్యా వ్యవస్థను.. నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.అమ్మ ఒడి రద్దు విదేశీ విద్యాదీవెన రద్దు, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు, ఇలా అన్ని రద్దు చేసుకుంటూ పోయి.. ఏం సాధిస్తారని ప్రశ్నించారు.ఇలా చేస్తే ప్రజాగ్రహం తప్పదని..ప్రజాక్షేత్రంలో ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు ఇప్పటికైనా.. కూటమి ప్రభుత్వం బుద్ధి మార్చుకొని.. విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజేపి విజయం

**సీనియర్ రాజకీయవేత్త పులి శ్రీరాములు**



**ఏలూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ఇటీవల జరిగిన ఢిల్లీ రాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించటం పట్ల సీనియర్ రాజకీయవేత్త పులి శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వం పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. లిక్కర్ స్కామ్ తో కేజ్రీవాల్ ప్రతిష్ట దెబ్బతిందన్నారు. అవినీతిపరులకు ఢిల్లీ ప్రజలు గట్టిగా బుద్ది చెప్పారని పులి శ్రీరాములు అభివర్ణించారు.

### పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న జనసేన పార్టీ నా సేన కోసం

## నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి





**తూర్పుగోదావరి /రాజానగరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** రాజానగరం మండలం ముక్కినాడ గ్రామంలో పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కవల సుబ్బారావు, చంద్రమ్మ వారి ఆధ్వర్యంలో కవల వారి కుల దేవత గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.జనసేన పార్టీ రాజానగరం మండలం మహిళ సాధికార నాయకురాలు తాళ్లపాటి కృపమణి నూతన గృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు .జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మానవ హక్కుల కమిషనర్‌గా

## డాక్టర్ ఇంతియాజ్

**నెల్లూరు ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్** అంతర్జాతీయ మానవ హక్కుల కమిషనర్ గా మదీనా వాచ్ అధినేత షేక్ ఇంతియాజ్ ను నెల్లూరు జిల్లాలో ప్రకటించిన నేపథ్యంలో శనివారం భారీ




బైక్ ర్యాలీను నిర్వహించారు. ఏ ఏఫ్ ఆర్ హాల్ బట్వాడి సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏ ఎఫ్ ఆర్ కన్వెన్షన్ హాల్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఆయనని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవుని హక్కులను తను అన్ని విధాలుగా కాపాడుతానని నేటి సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని వాటికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలలో మానవ హక్కుల యొక్క ఉపయోగాలను అవి ఎలా ఉపయోగించుకోవాలో అనే వాటిపై కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు.. తను కరోనా కష్ట సమయంలో కులం మతం పేదరికం వర్ణం చూడకుండా అనేకమైన స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను పాండిచ్చేరి రాష్ట్రం చే గుర్తింపు పడిన,ఎంపీ,ఎమ్మెల్యే చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడం జరిగిందని తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను మరింత పెంచేందుకు అంతర్జాతీయ హ్యూమన్ రైట్ కమిషన్ తన సేవలను గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు..తనపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా ఇటువంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా న్యాయం చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం ఇంతియాజ్ షేక్ ఇంతియాజ్ తన అభిమానులు బంద్ వర్గాలు పుష్పగుచ్చాలతో భారీ గజమాలతో సత్కరించారు.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో....

# భీష్మ ఏకాదశి జయ హెూమం

**గుంతకల్లు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కసాపురం శ్రీ లక్ష్మీనారాయణస్వామి రాతి దేవస్థానంలో భీష్మ ఏకాదశి హెూమంఆలయ అర్చకులు రాకేష్ స్వామి, చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ స్వప్న నర్సింగ్ హెూమ్ డాక్టర్ రమణ భీష్మ హెూమం చేయడం వారి పూర్వజన్మ సుకృతం వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయి అని అన్నారు. మహాభారతంలో సంతన మహారాజు పుత్రుడు భీష్ముడు పూర్వ నామము దేవామృతుడు భారతంలో ఒక ప్రధానమైన శక్తివంతమైన వ్యక్తి ఆ జన్మ బ్రహ్మచారి అయిన భీష్ముడు అంతే





కాలంలో ఈ విష్ణు సహస్రనామం బోధించాడు ఇంద్రుడు విష్ణుమూర్తి యొక్క అనుగ్రహంతోనే రాక్షసులపై విజయాన్ని సాధించాడు. తన పట్ల భక్తిని గ్రహించిన శ్రీకృష్ణుడు ఆయన పై కల అభిమానంతో ఈ ఏకాదశికి భీష్మ ఏకాదశిగా నామకరణం చేశారు. ఈ రోజున అతనిని పూజించిన వారికి ఏకాదశి హెూమాలు వత్తాన్ని ఆచరించిన వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని అన్నారు.అనంతరం డాక్టర్ రమణ మాట్లాడుతూ మన ప్రాంతంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం రావడమే మనం చేసుకున్న అదృష్టంగా భావిస్తూ గుడి నిర్మాణం నుండి స్వామివారి సేవకు రావడం జరుగుతుంది అని భీష్మ ఏకాదశి హెూమం చేయడం మా మనసుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి దేవస్థానం నిర్మించి మహా పుణ్యకార్యమైన నిత్య అన్న ప్రసాద వితరణ చేయడం ఆలయ కర్త అయినటువంటి తలారి శకుంతలమ్మ పరశురాముడు ఆదర్శ దంపతులు అభినందనీయులని అన్నారు. పరశురాముడు మాట్లాడుతూ ఐదు రోజులు ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా 12.02.25 బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఉ.9 గం.లకుమహా సుదర్శన హెూమం అన్న ప్రసాదాలు సా.4.గం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం 5:30 ని.లకు గరుడ వాహనంలో స్వామి అమ్మవార్ల గ్రామ రథోత్సవం మహా వైభవంగా జరుగును సమయాభావం వలన అందరిని కలవలేకపోయాము అందరూ తప్పక రావాలని అందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి రావాలని కోరుచూ ప్రతి రోజు నిత్య అన్న ప్రసాద వితరణ జరుగును.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు నిత్య అన్న ప్రసాద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మా భర్త మృతి పై అనుమానాలు ఉన్నాయి దర్యాప్తు చేపట్టి

# న్యాయం చేయండి

భార్య ఆస్మ బీమ్,రహీముల్

**డోన్ ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** పట్టణం లో కొండపేట కాలనీకి చెందిన ఆస్మ బీమ్,రహీముల్ లు మీడియా ద్వారా తెలిపిన వివరాల ప్రకారం డోన్ మండలం కొత్తపల్లె





గ్రామం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న ఫ్యాక్టరీలో సెటర్ పనులు నిర్మిస్తున్న సేఫ్ కాజ్ భాష కరెంటు మెయిన్ వైర్ కి తగులుకొని క్రిందపడి ప్రాణాలు కోల్పోయాడని చెబుతున్నారని కానీ ఈ మృతి పై మాకు ఫ్యాక్టరీ యజమాన్యులు గాని ఇంతవరకు ఏం జరిగిందో తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయలేదని మాకు ఈ మృతి పై యజమాన్యంపై అనుమానాలు ఉన్నాయని దీనిపై దర్యాప్తు జరిపి మాకు న్యాయం చేయాలని మా కుటుంబానికి ఆసరాగా ఉన్న మా కుటుంబ పెద్దదిక్కును కోల్పోయామని వారు తెలిపారు.

### ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపుకు

# సమైక్యంగా పనిచేద్దాం:ఎమ్మెల్యే రోషన్

**ఏలూరు బ్యూరో/ చింతలపూడి ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్** చింతలపూడి, లింగపాలెం మండలాల బిజెపి కేడర్ తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి క్యాంప్



కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపుకు కేడర్లకు అతీతంగా కష్టించి పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారు కూటమి నాయకులతో సమన్వయంగా వ్యవహరించడం తమకు ఎంతో సంతృప్తి కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని బిజెపి కేడర్ హర్షం వెలుబుచ్చింది.తెలుగుదేశం పార్టీ కేడర్ తో పాటు బిజెపి కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు సానుకూలంగా స్పందించారు.ప్రభుత్వ పథకాలలో తమకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యేని నాయకులు కోరారు.నియోజకవర్గ అభివృద్ధి, పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో సంతృప్తిని ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు.నియోజవర్గంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చింతలపూడి ఆర్టీసీ బ స్టాండ్ అభివృద్ధి చేయాలని పలువురు కోరారు.రోడ్లు, అభివృద్ధి చేయాలని పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలకు వెళ్లే రహదారిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. అందుకు శాసనసభ్యుడు సానుకూలంగా స్పందించడం విశేషం. నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటు, ఆర్థిక చేయూత అందించే కార్యక్రమాలు, పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రోషన్ తెలిపారు.

# దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న భక్తులు..!

### కంపుకొడుతున్నపట్టించుకోరా...తరలించాలంటే అలసత్వం ఎందుకు...!

### నిర్లక్ష్య ధోరణిలో వహిస్తున్న సంబంధిత అధికారులు..!

**మహానంది ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** కంపు కొడుతున్న పట్టించుకోరా.. తరలించాలంటే అలసత్వం ఎందుకు అని పలువురు భక్తులు మహానంది దేవస్థానం ఆలయ అధికారులను



ప్రశ్నిస్తున్నారు. క్షేత్రంలోని ప్రధాన కోనేరు వద్ద ఉన్న మండపాల్లో స్త్రీలు పుణ్యా స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాట్లు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా అక్కడ కొందరు స్త్రీలు మూత్ర విసర్జన చేయడం వల్ల కంపు కొడుతూ దుర్గంధం వెదజల్లుతున్నట్లు భక్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల కోనేరు చుట్టుపక్కల కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. దుస్తులు మార్చుకునే ప్రదేశాన్ని చిన్న కోనేరు పరిసర ప్రాంతాల్లో నికి తరలించాలని పలువురు కోరుతున్నారు. అమ్మవారి ఆలయం సమీపంలోనే మూత్ర విసర్జన జరుగుతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి మరి ఆలయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది ప్రశ్నార్థకంగా మారింది.

### పురంలో కూటమి ఆధ్వర్యంలో

# విజయోత్సవ సంబరాలు

**హిందూపురం ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా హిందూపురం పట్టణ



అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్ నందు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డి. ఈ రమేష్ , సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ,జనసేన ఇంచార్జ్ శ్రీ ఆకుల ఉమేష్ ,రాష్ట్ర నాయకులు మేడుకుర్తి హరి మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి అధికారం లో ఉన్న ఆప్ ఆద్మీ పార్టీ అవినీతి లో కూరుకుపోయి లిక్కర్ స్కామ్ లు చేసిన ఫలితంగా ప్రజలు వారి పార్టీ గుర్తు అయిన చీపురుతోనే ఢిల్లీ ప్రజలు ఊడ్చేశారని కేంద్రం లోనూ రాష్ట్రం లోను డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే భారతదేశ అభివృద్ధి సాధ్యం ని ఢిల్లీ ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించడం చాలా సంతోషం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భాస్కర్ (బాచి), శ్రీనివాసులు,శివ,నిమ్మకాయల రాము,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహమూర్తి,సునీల్, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు,బాబు ప్రసాద్, నాగభూషణం, లక్ష్మీనారయణ, ఆనందప్ప, ఉష, చంద్ర, పవన్, చిరు, ప్రవీణ్, ఈశ్వర్, ప్రభాకర్, వెంకట్, వెంకటరమణ, లక్ష్మి, హసీనా, స్వాతిరాజ్, నాగమణి, రాజమ్మ, శ్రీనివాసులు, నాగేష్,చౌడప్ప, కీర్తన్, సూరి, రామాంజనేయులు, రవి, రాఘవేంద్ర, రోహిత్, వినోద్, తేజ, మంజు, శివప్ప, గణేష్, నరేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్

### : ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి

**ధర్మవరం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ధర్మవరం నేటి సమాజంలో గుండె నొప్పితో బాధపడుతూ, గుండెపోటుతో చాలామంది మృతి చెందుతున్నారు. ఇటువంటి సమయంలో నేటి ప్రభుత్వం పేదల గుండెకు భరోసాగా, 45 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ వేయించి, ప్రాణాల నుండి కాపాడటం జరుగుతోందని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గుండెపోటు అనేది అధికంగా బీపీ, షుగర్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం రావడం, గుండె దడ రావడం, స్పృహ



కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలు అని తెలిపారు. ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వెనువెంటనే మొదటి గంటలోపు తాము ఇచ్చే వైద్య చికిత్సలతో పాటు ఇంజక్షన్ వేయించుకున్నప్పుడు పూర్తి దశలో ప్రాణము నుండి కాపాడగలమని వారు తెలిపారు. ప్రభుత్వమే 45 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్టెమి గుండెకు భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు మొదటి గంటలోనే అత్యంత కీలకంగా భావించి వెంటనే ప్రాణాలను కాపాడుకోవడానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. గుండెపోటు వచ్చిన గంటలోపే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ తో ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని తెలిపారు. పేదల కోసమే ప్రభుత్వం ఇటువంటి సేవలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక పరీక్షలను నిర్వహించి మొదటి గంటలోనే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ ను 24 మంది రోగులకు ఇచ్చి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. వీటిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ప్రతిరోజు అవగాహన చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. గుండెకు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తో పాటు గుండెపోటు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### లారీ కాటా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన

# ముక్కా సాయి వికాస్ రెడ్డి





**రైల్వే కోడూరు ఫిబ్రవరి0 8 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయితీ గోవిందం పల్లి వద్ద పోతురాజు సుమన్ నవీన్ చంద్రమౌళి బాలాజీ ఆహ్వానం మేరకు శ్రీ శివ శివ హర హర లారీ కాటా ప్రారంభోత్సవానికి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కాటాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అమలగుండం చంద్రమోహన్ తల్లం రమణారెడ్డి కల్లా చలపతి కొప్పూరపు అరవింద్ పాల్గొన్నారు.

### వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో

# రివ్యూ మీటింగ్

**కావలి జనవరి 08 సూర్య న్యూస్** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అయినటువంటి డాక్టర్ వి.సుజాత కావలి డివిజన్ విజిట్ లో భాగంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్



ప్రాంగణంలో కావలి డివిజన్ మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్స్ మరియు ఏఎన్ఎం తోటి రివ్యూ మీటింగ్ నిర్వహించటం జరిగింది .ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ లెప్రసీ కేసులు కొన్ని ఏరియాలలో కనపడుట వలన హౌస్ టు హౌస్ సర్వే చేయవలసిందిగా ,మరియు ప్రజలలో క్యాన్సర్ పట్ల అవగాహన అవసరమని క్యాన్సర్ స్క్రీనింగ్ అందరూ చేపించుకొని మొదటి దశలోనే క్యాన్సర్ను నయం చేయించుకోవచ్చని ,మరియు ప్రజలందరూ కమ్యూనికేబుల్ డిసీజెస్ పట్ల,టిబి రోగ నిర్ధారణపట్ల అవగాహన కల్పించాలని ఏఎన్ఎ%శీ% మరియు సూపర్వైజర్స్ కి తగు సూచనలు చేసి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ను అన్ని విభాగాల్లో ప్రథమంగా నిలపాలని చెప్పటం జరిగింది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పి .బ్రిజిత ,కావలి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్.పి .పద్మావతి పాల్గొన్నారు .

## నేడు శ్రీశైల దేవస్థానంలో స్వర్ణరథోత్సవం

**శ్రీశైలం(దేవస్థానం ) ఫిబ్రవరి 08సూర్య న్యూస్** దేవస్థానం వైదిక కమిటీ వారి సూచన మేరకు ప్రతీమాసములో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల స్వర్ణరథోత్సవం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. లోకకల్యాణార్థం ప్రతీమాసం ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. కాగా నేడు ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగునున్నది.ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేషపూజలునిర్వహించబడుతాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడుతుంది. కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని కోరుచున్నాము.

# ఒప్పంద ఉద్యోగిపై చర్యలు

**శ్రీశైలం (దేవస్థానం)ఫిబ్రవరి 08సూర్య న్యూస్** దేవస్థానంలో సహాయ ఇంజనీరుగా ఒప్పంద పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వి. రాజేశ్వరరావు శుక్రవారం రోజు న శ్రీశైలంలో తన నివాస గృహంలో ఎం. ఎ. రజాక్ అనే స్థానికుడితో కలిసి మద్యం సేవిస్తున్నట్లుగాను, సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వారిరువురిని పోలీస్ స్టేషన్ తరలించి, స్టేషన్కు బెయిల్ మంజూరు చేసినట్లుగాను దేవస్థానం దృష్టికి వచ్చినది.కాగా దేవదాయచట్టం 30/1987 అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం, మాంసాహారాన్ని భుజించడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ విషయమై క్షేత్రపరిధిలో పలుచోట్ల సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వి. రాజేశ్వరరావు, సహాయ ఇంజనీరు వారిని విధుల నుంచి నిలుపుదల చేయడం జరిగింది. అదేవిధంగా సదరు మద్యం సేవించిన వ్యక్తులు ఇరువురిపైనా కూడా చట్టపరంగా కేసు నమోదు చేసి తగు దర్యాప్తు జరిపించవలసినదిగా దేవస్థాన భద్రతా విభాగం ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్, శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భముగా తెలియజేయునది ఏమనగా శ్రీశైలక్షేత్రపరిధిలో మద్యం సేవించుట, పొగత్రాగుట. జూదమాడుట, మత్తుపదార్థాలను సరఫరా చేయుట, విక్రయించుట, సేవించుట మొదలైనవి నిషేధము మరియు నిషిద్ధము. ఇందుకు భిన్నముగా వ్యవహరించిన సిబ్బంది అయినా, మరే ఇతర వ్యక్తులు అయినా చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించడమైనది.

## అటువైపు ప్రజలు ఎవరు వెళ్లొద్దు :తహసిల్దార్ ఈశ్వరయ్య



**లింగాల ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కామసముద్రం గ్రామ సమీపంలోని ఒక పెద్ద పులి మూడు చిన్న పులులు, సంచరిస్తున్నట్లు రైతు మిద్దె ఆదినారాయణ తెలిపారని, లింగాల మండల తహసిల్దార్ ఈశ్వరయ్య ప్రకటన ద్వారా తెలిపారు, శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరు అటువైపు వెళ్ళద్దని ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చామని, గ్రామంలో రెవిన్యూ సిబ్బంది ద్వారా పులిలు సంచరిస్తున్నట్టు సమాచారం రావడంతో ప్రజల అప్రమత్తంగా జాగ్రత్త వహించాలని అన్నారు.

# ఏ సమస్య వచ్చినా నేనున్నా

### ఉదయగిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కాకర్ల అర్జీల స్వీకరణ

### భారీగా తరలి వచ్చిన ఎనిమిది మండలాల అర్జీదారులు

### పరిష్కారం కోసం అక్కడికక్కడే అధికారులకు ఫోన్





**ఉదయగిరి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించుట కొరకు వింజమూరు మండ లం లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాల యము నందు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన ఎనిమిది మండలాల అర్జీదారుల దగ్గర నుండి అందిన అర్జీలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సమస్యలను పరిష్కారమునకు కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, నియోజక వర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ అర్జీదారులందరికి భరోసాను అందించారు.

# ఇటుకల బట్టి యజమాని పేరు ఫిర్యాదులో రాయొద్దు అంటూ పోలీసులు అక్షేపన

### అందుకే రూరల్ పోలీసులపై నమ్మకం లేక డిఎస్పీకి ఫిర్యాదు చేశాం ...సోమవారం జిల్లా ఎస్పీని కలుస్తాం ...మాకు న్యాయం జరగకపోతే ప్రభుత్వం వద్దకు వెళ్తాం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 08 సూర్య న్యూస్** మా అన్న మృతి పై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, మా అన్న మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పనబాక బ్రహ్మం చెల్లెలు శివలక్ష్మి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇటుకల బట్టి యజమాని బెంగళూరు శ్రీనివాసులు రెడ్డి ని , మా అన్న భార్య నాగలక్ష్మి ని పోలీసులు విచారించాలని డిమాండ్ చేశారు. ఇటుకల బట్టిలో ఉరి వేసుకొని ఉంటే ఎందుకు పోలీసులకు తెలిపి వారు వచ్చేంతవరకు మృతదేహాన్ని అక్కడ ఉంచలేదని ప్రశ్నించారు. ఆత్మహత్య చేసుకున్నట్లు ఆనవాళ్లేవి మా అన్న మృతదేహంపై లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ పోలీసులు మాకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదన్నారు.

**అందుకే డిఎస్పీకి ఫిర్యాదు చేశాం...** ప్రొద్దుటూరు రూరల్ పోలీసులపై మాకు నమ్మకం లేదని, ఫిర్యాదులో ఇటుకల బట్టీల ఓనర్ పేరు రాస్తుంటే రాయదు అంటూ ఓ కానిస్టేబుల్ చెప్పడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు... మా అన్న ఎలా మృతి చెందారో ఆ నివేదిక నీకు కచ్చితంగా వస్తే మాకు న్యాయం జరిగినట్లేదని చెప్పారు. మా అన్న సెల్ఫోన్ ఇటుకల బట్టి యజమాని శ్రీనివాసులు రెడ్డి వద్ద ఎందుకు పెట్టుకున్నారని ఈ






విషయాన్ని తాను పోలీసుల దృష్టి కూడా తీసుకెళ్ళాను అని చెప్పారు. తాను ఫిర్యాదు చేశాక అప్పుడు పోలీసులు మా అన్న సెల్లును తెప్పించి మాకు ఇచ్చేశారని, విచారణ కోసం పోలీసులు ఆ సెల్లును కూడా దగ్గర పెట్టుకోలేదని వాపోయారు. ఎందుకంటే ఇటుకల బట్టి ఇలా యజమాని పేరు ఫిర్యాదుల రాస్తుంటే రాయొద్దని చెప్పారని , ఇటుకల బట్టీల యజమాని కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నివేదికను కూడా మార్పు చేసే ప్రయత్నం చేస్తారని తెలిపారు. మా అన్నను కొట్టిన తర్వాతే చంపారని, అప్పటివరకు మూడు ట్రాక్టర్ల ఇసుకను తీసుకొచ్చిన భార్యాభర్తలు, ఉన్నట్లుండి మా అన్న గదిలోకి ఎందుకు వెళ్లాల్సి వచ్చిందన్న విషయం పోలీసులు ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. సోమవారంజిల్లా ఎస్పీని కూడా కలుస్తాం , పోస్టుమార్టం నివేదికను కూడా మారుస్తారన్న అనుమానం మాకు ఉందన్న విషయాన్ని కూడా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మా అన్నను కొట్టి చంపారని , మృతదే హం పై ఉన్న గాయాలే చెబుతున్నాయి... మాకు న్యాయమే కావాల ని, మా అన్న పనబాక బ్రహ్మం ఉరి వేసుకునే మృతి చెంది ఉంటే ఆందోళన చేయమన్నారు.కావున తమకున్న అనుమానాల మేరకు, మేం చెబుతున్న వారిని విచారించి అసలు నిజాలు రాబట్టాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మొదటి తల్లి తమ్ముడు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 09 ఫిబ్రవరి, 2025

### 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

# ప్రతి ఒక్కరూ హాజరుకావాలి

**యాడికి ఫిబ్రవరి 08 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారని ఆ బ్యాచ్ లో చదివిన విద్యార్థులు తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో వృత్తిపరంగా వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తమ పాత అనుభవాలను పంచుకోవడానికి మరియు తమకు చదువు చెప్పి ప్రయోజకులుగా మార్చిన గురువులను పూజించుకోవడానికి ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఇంకా వారు మాట్లాడుతూ ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముఖ్య ఉద్దేశం 22 ఏళ్ల క్రితం మన తో చదువుకున్న, ఆడుకున్న ఫ్రెండ్స్ అందరు ఇపుడు ఎక్కడున్నారో, ఎలా ఉన్నారో తెలియదు. అపుడు ఉన్న మన బెస్ట్ ఫ్రెండ్ ఈరోజు మనకు కాంటాక్ట్ లో కూడా లేకపోవచ్చు..అందువల్ల దయచేసి అందరూ ఈ ఆదివారం ప్రోగ్రాం కు వచ్చేలా చేయాలని. ఒకే తల్లి పిల్లలు కూడా కలవడానికి దగ్గరలో పండగ ఎప్పుడొస్తుంది అని ఎదురుచూస్తారు...అలాగే ఇది మన 22 ఏళ్ల పండగ, మన మిత్రులతో కలిసి ఒకరోజు మాత్రమే జరగబోయే, జీవితాంతం గుర్తుండి పోయే పండగ.అందువల్ల నీ బెస్ట్ ఫ్రెండ్ ను అయినా, క్లాస్మేట్ ను అయినా ఇంత దగ్గరగా అందరినీ ఒకేచోట ఉండి పలకరించే సందర్భం మళ్ళీ వస్తుందో లేదో తెలియదు.ఒకవేళ వచ్చినా ఆ రోజు పరిస్థితులు నిన్ను నీ మిత్రునితో కలప లేకపోవచ్చు.ఈ ఒక్కరోజు అనుక్షణం మనందరికీ అపురూపం.అందువల్ల మనం మన ప్రతి మిత్రున్ని మన ఆలోచనలు అన్నీ పక్కన పెట్టి, సంతోషంగా పలకరించడానికి ఈ ఆదివారం మన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాడికి లో కలుద్దాం.22 ఏళ్ల క్రితం నీ మిత్రునికి చిన్న కష్టం తలపెట్టిన, నువ్వు ఇతరుల వల్ల ఇబ్బంది పడినా సంతోషంగా క్షమించ గలిగి అవన్నీ తీపి జ్ఞాపకాలుగా భావించి మంచి మిత్రులుగా మనం మళ్ళీ మన స్నేహాన్ని మరింత పెంచుకునే అరుదైన రోజని ఈ కార్యక్రమానికి 2002-2003 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా హాజరుకావాలని తెలియజేశారు.

### కాషాయం జండా ఎగురువేత పై సంబరాలు చేసుకున్న

## వెదురుకుప్పం మండల బిజెపి నాయకులు

**వెదురుకుప్పం ఫిబ్రవరి 8 (సూర్య న్యూస్ ప్రతినిధి):** ఢిల్లీ కోట గడ్డమీద కాషా యం జెండాను శనివారం ఎగుర వేశారు .ఈ సం దర్భంగా వెదురుకుప్పం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయం దగ్గర బీజేపీ నాయకులు కార్య కర్తలు రెండు చోట్ల పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోడిరెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు పాముల శేషాద్రి కుమార్, మాజీ మండల అధ్యక్షులు విశ్వనాధ రెడ్డి,విజయకుమార్ రెడ్డి,మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

### పోక్సో' కేసులో పోలీసులు నిర్లక్ష్యంగా

# వ్యవహరిస్తున్నారు

**నిందితుడు స్వేచ్ఛగా తిరుగుతున్నా అరెస్టు చేయడం లేదు.**

**బాధితురాలి తల్లి సుమియా ఆవేదన**

**పీలేరు సూర్య న్యూస్ ప్రతినిధి** కలికిరి మండల పల్లవోలు పంచాయతీ గడి గ్రామంలో 'పోక్సో' చట్టం కింద నమోదైన కేసులో కలికిరి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితురాలి తల్లి సుమయ్య వాపోయింది. కేసు పురో గతిపై శనివారం ఆమె పీలేరులో విలేఖరులతో మాట్లాడింది. గడి గ్రామా నికి చెందిన వైసీపీ నేత జుబేర్ అహ్మద్ కుమారుడు జునైద్ అహ్మద్ గత నెల 23వ తేదీ రాత్రి తన కుమార్తెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడన్నారు. అదే రోజు తాము ఫిర్యాదు చేసినా కలికిరి పోలీసులు పట్టించకోలేదన్నారు. చివరకు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి జోక్యంతో జనవరి 25న జునైద్పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేశారన్నారు. కేసు నమోదు చేసినప్పటికీ నిందితుడిని అరెస్టు చేయడంలోగానీ, నిందితుడు వినియోగించిన వాహనాన్ని గానీ సీజ్ చేయలేదన్నారు. తాము ఆ సంగతి గురించి పలుమార్లు కోరినా కలికిరి సీఐ రెడ్డిశేఖర రెడ్డి దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుత సున్నారన్నారు. ఈలోపు నిందితులు బంధువులైన పల్లవోలు పంచాయతీ సర్పంచ్ బీబీ ఆయిషా భర్త ఇసియాక్ అహ్మద్, నిందితుడి కి అండగా ఉన్నారని సమియ ఆరోపించింది.

# బిజెపి సంబరాలు

**పీలేరు సూర్య న్యూస్ ప్రతినిధి** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా పీలేరు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుశనివారం పీలేరు క్రాస్ రోడ్ లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వి వెంకటరమణ బిజెపి మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుధారాణి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు పీఎం ఖాన్ మరియు పట్టణ సీనియర్ బిజెపి నాయకులు మిలిటరీ నారాయణస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల...

# పరిష్కారానికి కృషి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**తిరుపతి సూర్య న్యూస్ ప్రతినిధి** ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్న మాదిరిగా తమకూ స్టయిఫండ్ ఇచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రి సవితను నగరంలోని పద్మావతి గెస్ట్ హౌస్ లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతిపత్రమందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయిఫండ్ పెంచి ఇస్తోందన్నారు. వారి మాదిరిగానే తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వారు మంత్రిని కోరారు. అనంతరం పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రమందజేశారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.

# చీపురు గుర్తు ను ఊడ్చేసిన ఢిల్లీ ఓటర్లు

### మోడీనే దేశానికి శ్రీ రామరక్ష: బిట్రగుంట క్రాంతికుమార్

**చర్ల పిబ్రవరి08 సూర్యన్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం చర్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నూపా రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహ్మద్ పహీంలు మాట్లాడుతూ కుంబకోణాలకు, అవినీతి కి చిరునామాగా మారిన ఆప్ కు, కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారని అన్నారు...ఎన్ని ఉచిత హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని, కేజ్రీవాల్ అవినీతి ని, ఉచిత హామీలను వారి చీపురు తోనే ఊడ్చి మూలన పెట్టారని అన్నారు.అవినీతికి పాల్పడే ప్రభుత్వాలు ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పుతో మేలుకోవాలని, ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు.నరేంద్ర మోదీ గారి పై, అలాగే భారతీయ జనతా పార్టీ పాలనపై నమ్మకం తో గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.. ఇక కాంగ్రెస్



విషయానికి వస్తే వరుసగా మూడో సారి సున్నా తో వారి ఖాతా తెరవకుండానే హ్యాట్రిక్ సాధించి ప్రజలలో విశ్వాసం కోల్పోయిన అతిపెద్ద పార్టీ అని, త్వరలో కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కలిసిపోవడం ఖాయమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కి ఓటేసిన ప్రజలు వారి పొరపాటుని గ్రహించారని, ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలంగాణా లో బీజేపీ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని అన్నారు. తెలంగాణలో రానున్న ఏ ఎన్నికలలో అయినా భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని, అలాగే పై బీజేపీ జెండా ఎగరుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎండీ పహీం,మండల మాజీ అధ్యక్షులు నక్క కన్నయ్య, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణ చందు, ఓబీసీ జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు, సీనియర్ నాయకులు సాధం లోకనాధం, ముత్తరం రత్తయ్య,గునురి రమణ,సిరిపురపు రాఘవులు, పాశిగంటి సంతోష్,గంజి వెంకట్రావు, కొండేటి చంద్ర శేఖర్,చిడెం గోపి,ముత్తరం శ్రీనివాస్, బందా మధు, చింతూరి విశ్వనాధం, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

### చెరుకు ట్రాక్టర్ ను లారీ ఈడ్చికెళ్లడంతో

# రోడ్డు ప్రక్కన తిరగబడింది


**గోపాలపురం ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** చెరుకు ట్రాక్టర్ తాడిమల్ల నుండి తాడువాయి లో గల చెరుకు ఫ్యాక్టరీ కి చెరకు లోడు ట్రాక్టర్ వెళుతున్న ట్రాక్టర్ ను వెనుక నుండి లారీ



ట్రాక్టర్ పక్కనుండి వెళుతూ చెరుకు ట్రాక్టర్ తాళ్లు లారీకి పట్టుకోవడంతో మండలంలోని.జగన్నాథపురం - కరిచర్లగూడెం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై వెళ్తున్న చెరుకు ట్రాక్టర్ ను వెనుక నుండి వచ్చిన లారి తగిలి సుమారు 60 మీటర్లు దూరం లాక్కెళ్ళడంతోతిరగబడిన ట్రాక్టర్. ట్రాక్టర్ డ్రైవర్ లోయలో పడడంతో ట్రాక్టర్ డ్రైవర్ సమయస్ఫూర్తితో అటుగా వెళుతున్న మోటార్ సైకిల్ ను తీసుకొని,పరారైన లారి డ్రైవర్ ను కొయ్యలగూడెం శివారులో వెంటాడి ట్రాక్టర్ డ్రైవర్ పట్టుకున్నాడు.ఈ సంఘటనలోఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన సీఐ.వంశీనాథ్

**దేవనకొండ (రూరల్) ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శనివారం వాహనదారులకు సీఐ వంశీనాథ్ డ్రంక్ అండ్ డ్రైవ్



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడుపుతున్న వాహనదారులపై ఆయన కేసు నమోదు నమోదు చేశామని వారు అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని వాహనదారులను సిఐ హెచ్చరించారు.ఎస్పీ ఆదేశాలతో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు ఎస్సైలు బదిలీ



**ప్రకాశం ఫిబ్రవరి 08సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ దామోదర్ జిల్లాలోని ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు వన్ టౌన్ లో పని చేస్తున్న ఎస్సై త్యాగరాజును దొనకొండకు ఒంగోలు విఆర్ లో ఉన్న ఎస్సై రమణను ఒంగోలు టూ టౌన్ కు, కొమరోలులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు నాయక్ ను ఒంగోలు వన్ టౌన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఎస్ఐలు వెంటనే బాధ్యతల స్వీకరించాలన్నారు

### నీకు కూడా కుటుంబం ఉందని

# గుర్తు పెట్టుకో...

### ఎమ్మెల్యే పుల్లారావుపై రజిని ఆగ్రహం

**ఏపీ స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 08సూర్య న్యూస్** ఎమ్మెల్యే పుల్లారావు కట్టుకథలతో తనపై మళ్లీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారంటూ మాజీ మంత్రి రజిని శనివారం ఆరోపణలు చేశారు. ఎనభై ఏళ్లు పైబడిన తన మామగారిపై కూడా కేసులు పెట్టించి కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెన్‌లో ఉన్న తన మరిదిపై కూడా అక్రమ కేసులు పెట్టించారని ప్రెస్‌మీట్‌లో దుయ్యబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, నీకు కూడా కుటుంబం ఉంది గుర్తుంచుకో అంటూ హెచ్చరించారు. మరో నలభై ఏళ్ల వరకు తాను రాజకీయాల్లో



ఉంటానని, ఎక్కడ దాక్కున్నా కచ్చితంగా లాక్కొని వస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. చేసిన ప్రతిదానికీ వడ్డీతో సహా చెల్లిస్తామంటూ హెచ్చరించారు. కుటుంబం, కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధిపై దృష్టి పెడితే ఈ ప్రభుత్వంలో అరాచకాలపై దృష్టి పెట్టారంటూ రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 నుంచి 19 వరకు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలపై తాను దృష్టి పెట్టి ఉంటే పుల్లారావు ఎక్కడ ఉండేవాడో గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. తమ పార్టీ నేతలను జైలుకు పంపిస్తే కచ్చితంగా అదే స్థాయిలో రియాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి చిలకలూరిపేటలో పేకాట, అక్రమ మైనింగ్, సెటిల్మెంట్లు, అన్యాయాలు పెరిగాయంటూ చెప్పారు.

### అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు

# దరఖాస్తు చేసుకోవాలి

**ఒంగోలు ఫిబ్రవరి 08సూర్య న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా పని చేయుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ కిరణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల నందు పనిచేయుచున్న, ఆసక్తి గల స్కూల్ అసిస్టెంట్ దరఖాస్తు చేసు కోవాలన్నారు.



# కన్నుల పండువగా శ్రీ సిద్దేశ్వర లంక దహన కార్యక్రమం


### రంగురంగుల కాంతులతో హరివిల్లులా శ్రీ సిద్దేశ్వర మైదానం

### లంకా దహన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు - అలరించిన నాగుపాము రూపంలోని బాణా సంచాలు





**హొళగుంద ఫిబ్రవరి 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఆంధ్రా, కర్ణాటక సరిహద్దు గ్రామాల ఇలవేల్పైన శ్రీ సిద్ధేశ్వర స్వామి జాతర మహోత్సవాల్లో భాగంగా భక్తులను అలరించే ముఖ్య ఘట్టమైన లంకాదహన కార్యక్రమం శనివారం రాత్రి అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజ పంపన్నగౌడ్, నిర్వాహకులు శివశంకర్ గౌడ్, సిద్ధార్థగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను అమితంగా ఆకట్టుకుంది. రమణీయంగా సిద్ధప్ప,సిద్ధమ్మ కళ్యాణోత్సవం అంతకు ముందు ఆలయ పూజారులు సిద్ధప్ప, సిద్ధమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం సిద్ధమ్మను ఆలయంలో ఉంచి సిద్ధప్ప మూర్తిని పల్లకీలో అదిష్టించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తేరు బజారులో ఊరేగింపు జరిపారు. కల్యాణం అనంతరం సిద్ధేశ్వరుడు విహార యాత్రకు బయలుదేరి తిరిగి విజయవంతంగా సిద్ధమ్మ వద్దకు చేరడంతో



ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడమే ఈ లంకాదహన ప్రతీతి అని ధర్మకర్త రాజ పంపన్నగౌడ్ తెలిపారు. ఉత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు. రూ.లక్షల విలువ చేసే రకరకాల బాణసంచాను కాల్చారు. భక్తులు దాదాపు గంటల పాటు సంభ్రమాశ్చర్యాలతో తిలకించారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ఆలూరు సీఐ వెంకటాచలపతి నేతృత్వంలో ఎస్ఐ బాల నరసింహులు, ప్రొఫెషన్ ఎస్ఐ మహబూబ్బాషా, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. స్థానిక తేరువీధిలో 'కుడుక కట్టిద తాళి' అనే కన్నడ సామాజిక నాటక ప్రదర్శన జరిగింది. ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్షి, అలాగే తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్, మరియు ఎల్లెల్సీ డిపి ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, తెదేపా నాయకులు బాబి,తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. వైకాపా ఎమ్మెల్యే విరుపాక్షి, తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పక్కపక్కనే కూర్చుని చూపరులను ఆకట్టుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. ఆలయ ధర్మకర్తలు ఆయన్ను ఘనంగా సత్కరించారు.